# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 252, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) మంగళవారం - 26 - నవంబర్ - 2024


## పెర్త్ టెస్టులో భారత్ ఘన విజయం



పెర్త్ వేదికగా భారత్, ఆసీస్ తొలి టెస్టు

295 పరుగుల తేడాతో టీమిండియా గెలుపు

534 పరుగుల భారీ లక్ష్యఛేదనలో 238 రన్స్‌కే ఆసీస్ ఆలౌట్

అర్ధ శతకం (89)తో ట్రావిస్ హెడ్ ఒంటరి పోరాటం

జస్ప్రీత్ బుమ్రాకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు

2

## వచ్చే నెల రెండు ప్రయోగాలను చేపట్టనున్న ఇస్రో



డిసెంబర్ 4న పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం

డిసెంబర్ 24న పీఎస్ఎల్వీ సీ60 ప్రయోగం

పీఎస్ఎల్వీ సీ60 ద్వారా రిశాట్-1బిని నింగిలోకి పంపనున్న ఇస్రో

2

## అల్పపీడనం, వాయుగుండం అంటే ఏమిటి? తుఫాన్లనీ ఒక్కచోటే ఎందుకు పుడుతున్నాయి?



2

అమరావతి :దతుఫాన్లు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తాయి. వీపరీతమైన ఆస్తి నష్టం, ప్రాణం నష్టం కలిగిస్తాయి. తుఫాన్ల విధ్వంసం నుంచి కోలకోడానికి కొన్నిసార్లు ఏళ్లు పడుతుంది. అయితే ఈ తుఫాన్లు ఎందుకు ఏర్పడతాయి.. ఎలా ఏర్పడుతాయి? మనం తరుచుగా వినే అల్ప పీడనం, వాయుగుండం అంటే ఏంటి లాంటి వివరాలు తెలుసుకుందామా..?

## మహారాష్ట్ర సీఎం పదవిపై ఉత్కంఠ... స్పందించిన అజిత్ పవార్





2

- భాగస్వామ్య పార్టీలు కలిసి సీఎం పదవిపై నిర్ణయం తీసుకుంటాయన్న పవార్
- కూటమి పార్టీలు తమ తమ నాయకుడిని ఎన్నుకున్నట్లు చెప్పిన అజిత్ పవార్
- శాసన సభా పక్ష నేతలుగా ఎన్నికైన తాము కూర్చొని మాట్లాడుకుంటామన్న పవార్

# పార్లమెంట్ లో పోలవరం చర్చకు టీడీపీ వైసీపీ సై!



- టీడీపీ అయిదేళ్ళ ఏలుబడిలో అత్యధిక శాతం పనులు పూర్తి అయ్యాయి
- పోలవరం ఎత్తు తగ్గింపు అన్న దాని మీద టీడీపీ కూటమిని ఇరకాటంలో పెట్టడానికి వైసీపీ ఈ చర్చ
- టీడీపీ పోలవరం మీద చర్చ అంతా వైసీపీ అయిదేళ్ళ ఏలుబడిలో ఏ ఒక్క పనీ చేయకుండా సర్వనాశనం చేశారు
- ఏపీకి చెందిన లోక్ సభ రాజ్యసభ సభ్యులు 36 మంది పట్టు బట్టాలని కోరుతున్నారు

అమరావతి : పోలవరం విషయంలో అధికార టీడీపీ విపక్ష వైసీపీ రెండూ కూడా ఒకే మాటకు వచ్చాయా అంటే రెండు పార్టీల పార్లమెంటరీ లీడర్లు మాట్లాడిన తీరుని చూస్తే అది అనిపిస్తోంది. టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు కేంద్రం నిర్వహించిన అఖిల పక్ష భేటీ తరువాత మీడియాతో మాట్లాడుతూ గత పదేళ్ళుగా పోలవరం నిర్మాణంలో జరుగుతున్న తీరు తెన్నుల మీద చర్చ సాగాలని కోరారు. / విభజన హామీలలో అతి ముఖ్యమైన పోలవరం ప్రాజెక్ట్ ఏపీకి జీవనాడిగా ఉందని అయితే పదేళ్ళలో ఆ ప్రాజెక్ట్ నెమ్మదిగా సాగుతోందని అన్నారు. అయితే టీడీపీ అయిదేళ్ళ ఏలుబడిలో అత్యధిక శాతం పనులు పూర్తి అయ్యాయని చెబుతున్నారు. వైసీపీ అయిదేళ్ళ పాలనలోనే పోలవరం పనులు కేవలం

> టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు కేంద్రం నిర్వహించిన అఖిల పక్ష భేటీ తరువాత మీడియాతో మాట్లాడుతూ గత పదేళ్ళుగా పోలవరం నిర్మాణంలో జరుగుతున్న తీరు తెన్నుల మీద చర్చ సాగాలని కోరారు. / విభజన హామీలలో అతి ముఖ్యమైన పోలవరం ప్రాజెక్ట్ ఏపీకి జీవనాడిగా ఉందని అయితే పదేళ్ళలో ఆ ప్రాజెక్ట్ నెమ్మదిగా సాగుతోందని అన్నారు. అయితే టీడీపీ అయిదేళ్ళ ఏలుబడిలో అత్యధిక శాతం పనులు పూర్తి అయ్యాయని చెబుతున్నారు.

2లో



## జైలుకెళ్తే సీఎం కావొచ్చని కేటీఆర్ భావిస్తున్నారు.. కానీ ఆ ఛాన్స్ కవిత కొట్టేశారు: రేవంత్ రెడ్డి



2లో

కేసీఆర్ ఫ్యామిలీలో సీఎం పదవి కోసం పోటీ ఎక్కువగా ఉందన్న సీఎం

బీఆర్ఎస్ హయాంలోనూ అదానీకి ప్రాజెక్టులు కట్టబెట్టారని విమర్శ

మహారాష్ట్రలో గెలుపుతో సంబరాలు చేసుకోవడానికి ఏముందని విమర్శ

హైదరాబాద్ : జైలుకెళ్తే ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ భావిస్తున్నట్లుగా ఉందని, కానీ కేసీఆర్ కుటుంబంలో ఆ ఛాన్స్ ఆయన చెల్లె కవిత కొట్టేసిందని మిగతా..2లో

## పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం.. విపక్షాల రచ్చతో ఎల్లుండికి వాయిదా



2

- ప్రతిపక్ష ఎంపీల నినాదాల మధ్య ఉభయ సభలు రోజంతా వాయిదా
- బుధవారం తిరిగి ప్రారంభమవనున్న సమావేశాలు
- రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం విరామం

## పార్లమెంట్ సమావేశాలకు ముందు ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు.. కాంగ్రెస్‌పై ముప్పేట దాడి



2లో

- ప్రజలు పదేపదే తిరస్కరిస్తున్న వ్యక్తులు పార్లమెంట్, రాజ్యాంగాలను అవమానిస్తున్నారన్న మోదీ
- గూండాయిజం ద్వారా సభలను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు
- మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడి ఓటమిని ఉద్దేశించి మోదీ విమర్శలు
- పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు మీడియాతో మాట్లాడిన మోదీ

# రూ.100 కోట్లు ఇవ్వొద్దని అదానీకి లేఖ రాశాం...

### ఇక తెలంగాణను వివాదాల్లోకి లాగకండి: సీఎం రేవంత్ రెడ్డి



- విమర్శల దృష్ట్యా రూ.100 కోట్ల విరాళం తిరస్కరిస్తున్నామన్న సీఎం
- ఏ సంస్థకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్న సీఎం
- స్పీకర్ కుమార్తె పెళ్లి కోసం ఢిల్లీకి వచ్చినట్లు వెల్లడి

హైదరాబాద్ : స్కిల్ యూనివర్సిటీకి ఇస్తామన్న రూ.100 కోట్లు ప్రభుత్వ ఖాతాలో వేయకండని తాము అదానీకి లేఖ రాశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# మహా రిజల్ట్స్ మీద జగన్ సైలెంట్

- మహారాష్ట్ర ఫలితాల మీద మాత్రం సైలెంట్ గా ఉండడం మీదనే చర్చ
- నాడు ఎందుకు రియాక్ట్ అయ్యారు. నేడు ఎందుకు సైలెంట్ అయ్యారు
- కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు ఈవీఎంల మీద డౌట్లు వ్యక్తం చేస్తున్నా జగన్ రియాక్ట్ కాలేదు
- ఏపీలో అధికార టీడీపీ కూటమికి ఈ రోజు కూడా అసలైన ఆల్టర్నేషన్ అంటే అది కచ్చితంగా వైసీపీయే అన్న భావన ఉంది
- ఏపీ రాజకీయాల మీద ఫుల్ ఫోకస్ పెడితే ఫ్యూచర్ లో ఏది ఎలా జరిగితే అలా అన్నట్లుగానే వైసీపీ అధినాయకత్వం ఉంది



వివరాలు 2లో..

అమరావతి : సరిగ్గా నెల క్రితం జరిగిన హర్యానా కాశ్మీర్ ఎన్నికల ఫలితాలు వచ్చినపుడు వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ రియాక్ట్ అయ్యారు. ముఖ్యంగా హర్యానాలో మిగతా..2లో

## అల్లుడు, అన్న, తమ్ముడి కోసమే రేవంత్ పనిచేస్తుండు.. ప్రజల కోసం కాదు.. మండిపడ్డ కేటీఆర్



హైదరాబాద్ : ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారు. గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు.

## బీహార్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది: ప్రశాంత్ కిశోర్





2లో

బీహార్ ఒక విఫల రాష్ట్రం అన్న ప్రశాంత్ కిశోర్

బీహార్ ను అభివృద్ధి వైపు నడపాల్సిన అవసరం ఉందని వ్యాఖ్య

2025లో తమ పార్టీ జన్ సురాజ్ పక్కాగా గెలుస్తుందని ధీమా

బీహార్ రాష్ట్ర అభివృద్ధిపై ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీహార్ ఒక విఫల రాష్ట్రమని అన్నారు. అమెరికాలోని బిహారీ ప్రవాసులతో ఆయన వర్చువల్ గా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కిశోర్ మాట్లాడుతూ... బీహార్ తీవ్ర ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని అన్నారు.

శుభోదయం
మంగళవారం - 26 - నవంబర్ - 2024

# పెర్త్ టెస్టులో భారత్ ఘన విజయం

న్యూఢిల్లీ : బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత జట్టు ఘన విజయం సాధించింది. 534 పరుగుల భారీ లక్ష్యఛేదనతో బరిలోకి దిగిన ఆతిథ్య ఆస్ట్రేలియా 238 పరుగులకే ఆలౌట్ కావడంతో టీమిండియా 295 రన్స్ తేడాతో గెలిచింది. ఓవర్‌నైట్ స్కోర్ 12/3తో నాలుగో రోజు ఆట కొనసాగించిన ఆసీస్ మరో ఐదు పరుగులు జోడించి ఉస్మాన్ ఖవాజా వికెట్‌ను కోల్పోయింది. ఆ తర్వాత స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్ ద్వయం కొద్దిసేపు భారత బౌలర్లను నిలువరించింది. ఐదో వికెట్‌కు ఈ జోడి 62 పరుగుల భాగస్వామ్యాన్ని అందించింది. అయితే, మహ్మద్ సిరాజ్ ఓ అద్భుతమైన బంతితో స్మిత్‌ను బోల్తా కొట్టించాడు. ఈ క్రమంలోనే ట్రావిస్ హెడ్ హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. ఆ తర్వాత మిచెల్ మార్ష్‌తో కలిసి స్కోర్ బోర్డును పరిగెత్తించాడు. 89 పరుగులు చేసి సెంచరీ వైపు దూసుకెళ్తున్న హెడ్‌ను బుమ్రా పెవిలియన్‌కు పంపాడు. దీంతో మార్ష్, హెడ్ నెలకొల్పిన 82 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అనంతరం స్వల్ప వ్యవధిలోనే మిచెల్ మార్ష్ (47), మిచెల్ స్టార్క్ (12) వికెట్లను కోల్పోవడంతో ఆసీస్ ఓటమి ఖాయమైంది. చివరికి ఆతిథ్య జట్టు 58.4 ఓవర్లలో 238 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ చెరో 3 వికెట్లు తీశారు. అలాగే వాషింగ్టన్ సుందర్ 2, హర్షిత్ రాణా, నితీశ్ కుమార్ రెడ్డి తలో వికెట్ పడగొట్టారు. రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 8 వికెట్లతో (మొదటి ఇన్నింగ్స్ లో 5, రెండో ఇన్నింగ్స్‌లో 3) రాణించిన కెప్టెన్ బుమ్రా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాగా, ఈ విజయంతో ఐదు మ్యాచుల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత్ 0-1తో లీడ్‌లోకి దూసుకెళ్లింది. ఇక రెండో టెస్టు వచ్చే నెల 6 నుంచి 10వ తేదీ మధ్య అడిలైడ్‌లో జరగనుంది.

భారత్ తొలి ఇన్నింగ్స్: 150, రెండో ఇన్నింగ్స్: 487/6 డిక్లేర్
ఆసీస్ తొలి ఇన్నింగ్స్: 104, రెండో ఇన్నింగ్స్: 238

## వచ్చే నెల రెండు ప్రయోగాలను చేపట్టనున్న ఇస్రో

న్యూఢిల్లీ : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో వరుస విజయాలతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. వచ్చే నెల ఇస్రో రెండు రాకెట్ ప్రయోగాలను చేపట్టనుంది. డిసెంబర్ 4న పీఎస్ఎల్వీ సీ59, డిసెంబర్ 24న పీఎస్ఎల్వీ సీ60 రాకెట్లను ప్రయోగించడానికి సిద్ధమవుతోంది. శ్రీహరికోట షార్ లోని ప్రయోగ వేదికకు సంబంధించిన మొబైల్ సర్వీస్ టవర్ లో పీఎస్ఎల్వీ సీ59 రాకెట్ అనుసంధానం పనులు జరుగుతున్నాయి. పీఎస్ఎల్వీ ఇంటిగ్రేషన్ బిల్డింగ్ లో పీఎస్ఎల్వీ సీ60 అనుసంధానం పనులు కొనసాగుతున్నాయి. పీఎస్ఎల్వీ సీ59 రాకెట్ ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోభా-3 అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు చిన్నతరహా ఉపగ్రహాలను వాణిజ్యపరంగా ప్రయోగించనున్నారు. డిసెంబర్ 24న జరిగే పీఎస్ఎల్వీ సీ60 ద్వారా రిశాట్-1బీ అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు వాణిజ్యపరమైన ఉపగ్రహాలను ప్రయోగించబోతున్నారు.

## మహారాష్ట్ర సీఎం పదవిపై ఉత్కంఠ... స్పందించిన అజిత్ పవార్

న్యూఢిల్లీ : మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్‌కు ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ మద్దతు పలికారు. మహారాష్ట్ర తదుపరి సీఎం ఎవరనేది ఇంకా తేలలేదు. సీఎం పదవి రేసులో ఫడ్నవీస్ ముందున్నారు. సీఎం, శివసేన చీఫ్ ఏక్‌నాథ్ షిండే కూడా అదే పదవిలో కొనసాగాలనుకుంటున్నారు. అత్యధిక సీట్లు గెలుచుకున్న తమ పార్టీకి సీఎం పదవి రావాలని బీజేపీ చెబుతోంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి అంశంపై అజిత్ పవార్ స్పందించారు. భాగస్వామ్య పార్టీలు కలిసి ముఖ్యమంత్రి పదవిపై నిర్ణయం తీసుకుంటాయని అజిత్ పవార్ వెల్లడించారు. అసెంబ్లీలో ఎన్సీపీ నేతగా తనను తమ పార్టీ ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారని తెలిపారు. శివసేన నుంచి ఏక్‌నాథ్ షిండే, బీజేపీ నుంచి ఫడ్నవీస్ ఎన్నికైనట్లు తెలిపారు. తాము ముగ్గురం కూర్చొని ముఖ్యమంత్రి పదవిపై తుది నిర్ణయానికి వస్తామన్నారు. మహారాష్ట్ర శాసన సభ గడువు మంగళవారంతో ముగియనుంది. గెలిచిన కూటమి ఆ తర్వాత 24 గంటల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి. లేదంటే రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని మహాయుతి కూటమి భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 132, ఏక్‌నాథ్ షిండేకు చెందిన శివసేన పార్టీ 57, అజిత్ పవార్‌కు చెందిన ఎన్సీపీ 41 స్థానాలను గెలుచుకున్నాయి. ప్రతిపక్ష ఎంవీఏ కూటమి నుంచి శివసేన (యూబీటీ) 20, కాంగ్రెస్ 16, ఎన్సీపీ (ఎస్పీ) 10 సీట్లు గెలుచుకున్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 145 సీట్లు అవసరం.

## పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం..
# విపక్షాల రచ్చతో ఎల్లుండికి వాయిదా

న్యూఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. విపక్షాల నినాదాల మధ్య లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రొసీడింగ్స్ మొదలయ్యాయి. అయితే అదానీ లంచం వ్యవహారంపై చర్చ చేపట్టాలంటూ విపక్ష ఎంపీలు నినాదాలు చేయడంతో ఉభయ సభలు ఒక రోజంతా వాయిదా పడ్డాయి. దీంతో ఉభయ సభలు తిరిగి బుధవారం ప్రారంభమవనున్నాయి. సమావేశాలు ప్రారంభమవగానే ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నినాదాలు మొదలు పెట్టారు. దీంతో నిమిషాల వ్యవధిలోనే మధ్యాహ్నం 12 గంటలకు సభలు వాయిదాపడ్డాయి. తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా నినాదాలు కొనసాగడంతో ఒక రోజంతా వాయిపడ్డాయి. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం లోక్‌సభ, రాజ్యసభ సమావేశాలను నిర్వహించడం లేదని ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ హౌస్‌లో సభలో విపక్షాల వ్యూహాన్ని నిర్ణయించేందుకు ఇండియా కూటమికి చెందిన పార్టీల ఫ్లోర్ లీడర్లు సమావేశమయ్యారు. 'మణిపూర్ అంశాన్ని ఉభయ సభల్లో లేవనెత్తాలని కోరామని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ తెలిపారు. మణిపూర్‌లో శాంతిభద్రతలతో పాటు దేశంలో నిరుద్యోగ సమస్య, ఉత్తర భారతంలో కాలుష్య పరిస్థితితో పాటు పలు అం శాలపై మాట్లాడతామన్నారు. మరోవైపు జాయింట్ పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని పొడిగించాలని ప్రతి పక్షాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను అభ్యర్థించాయి. కమిటీ తన పరిధిలోని కీలకమైన విషయాలను క్షుణ్ణంగా పరిశోధించి, చర్చించడానికి మరింత సమయాన్ని ఇవ్వాలని కోరాయి. కాగా ఈ పార్లమెంట్ సమావేశాలు డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. వక్ఫ్ చట్టం (సవరణ) బిల్లుతో సహా పలు కీలక బిల్లులపై చర్చించనున్నారు. పార్లమెంట్ పరిశీలన కోసం ప్రభుత్వం మొత్తం 16 బిల్లులను లిస్టింగ్ చేసింది.

## పార్లమెంట్ సమావేశాలకు ముందు ప్రధాని
## మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు.. కాంగ్రెస్‌పై ముప్పేట దాడి

న్యూఢిల్లీ : (సోమవారం) నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్న విషయం తెలిసిందే. సమావేశాల ప్రారంభానికి ముందు విపక్ష కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముప్పేట దాడి చేశారు. ప్రజలు పదే పదే తిరస్కరించినవారు పార్లమెంటును, ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తున్నారంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కొందరు వ్యక్తులు చేతికింద మనుషులను పెట్టుకొని గూండాయిజం ద్వారా పార్లమెంటును నియంత్రించేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారని మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వారి చర్యలన్నింటినీ దేశ ప్రజలు గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు వారిని మళ్లీ శిక్షిస్తారని అన్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరగాలని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించిన రెండు రోజుల తర్వాత ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రజలు దాదాపు 80-90 సార్లు తిరస్కరించివారు పార్లమెంటులో చర్చలు జరగనివ్వడం లేదు. మన రాజ్యాంగంలో పార్లమెంటు, మన ఎంపీలు ఎంతో ముఖ్యం. పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు జరగాలి. ఎక్కువ మంది ఎంపీలు చర్చలకు సహకారం అందించాలి. పలు విశేషాలతో ఈ పార్లమెంట్ సమావేశాలు చాలా ప్రత్యేకమైనవి. రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరం ప్రారంభమవనుండడం అందులో ఒకటి" అని ప్రధాని మోదీ గుర్తుచేశారు. కాగా పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. ఈ సమావేశాల్లో 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' బిల్లును ప్రవేశపెట్టవచ్చనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఇక ఈ సెషన్‌లో వక్ఫ్ సవరణ బిల్లు, విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లులు చర్చకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు, రైల్వే చట్టం సవరణ బిల్లులు లోక్‌సభలో ప్రవేశపెట్టే సూచనలు ఉన్నాయి.ం

# బీహార్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది: ప్రశాంత్ కిశోర్

మొదటి పేజి తరువాయి




బీహార్ ను అభివృద్ధి వైపు నడపాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఒకవేళ బీహార్ ఒక దేశమైతే... జనాభా పరంగా ప్రపంచంలో 11వ అతిపెద్ద దేశమవుతుందని తెలిపారు. జనాభా పరంగా జపాన్ ను బిహార్ దాటేసిందని చెప్పారు. 2025లో బీహార్ లో జన్ సురాజ్ ప్రభుత్వం ఏర్పడితే... పాఠశాల విద్యకు తొలి ప్రాధాన్యతను ఇస్తామని ప్రశాంత్ కిశోర్ తెలిపారు. మద్యపాన నిషేధం వల్ల రాష్ట్ర ఆదాయం తగ్గిపోయిందని చెప్పారు. ఉప ఎన్నికల్లో తమ పార్టీ పేలవమైన ప్రదర్శన కనబర్చినప్పటికీ... తమ పార్టీపై ఆశాజనకంగానే ఉన్నామని తెలిపారు. 2025లో జన్ సురాజ్ పక్కాగా గెలుస్తుందని చెప్పారు. 2029-30 నాటికి బీహార్ ను ఆదాయ రాష్ట్రంగా మార్చడం ఒక సవాలు అని అన్నారు. అంకితభావంతో పని చేస్తే ఏదైనా సాధ్యమేనని చెప్పారు.

# మహా రిజల్ట్స్ మీద జగన్ సైలెంట్

మొదటి పేజి తరువాయి



ఫలితాలు అన్నీ కాంగ్రెస్ కి అనుకూలంగా ఉంటాయని సర్వేలు చెప్పాయి. కానీ ఫలితాలు చూస్తే బీజేపీకే మరోసారి పట్టం కట్టాయి. దాంతో రిజల్ట్ వచ్చిన వెంటనే జగన్ రియాక్ట్ అయ్యారు. ఈవీఎంల తీరు మీద అనుమానాలు వ్యక్తం చేశారు. ఇపుడు చూస్తే మహారాష్ట్రలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ల్యాండ్ స్లైడ్ విక్టరీ ఎన్డీయే కూటమికి దక్కింది. అక్కడ ఇండియా కూటమి సోదిలోకి రాకుండా పోయింది. మరి దేశమంతా రాజకీయంగా ప్రకంపనలు సృష్టించేలా మహా రాష్ట్ర ఎన్నికల ఫలితాలు వస్తే జగన్ నుంచి ఈసారి రియాక్షన్ రాలేదు. నిజానికి జగన్ ప్రతీ ఎన్నికకూ ప్రతీ రాజకీయ పరిణామానికి రియాక్ట్ అవుతారని కాదు కానీ హర్యానా ఫలితాల మీద ఆయన స్పందించి ఈ విధంగా మహారాష్ట్ర ఫలితాల మీద మాత్రం సైలెంట్ గా ఉండడం మీదనే చర్చ సాగుతోంది. నాడు ఎందుకు రియాక్ట్ అయ్యారు. నేడు ఎందుకు సైలెంట్ అయ్యారు అన్నదే అంతా అనుకుంటున్నది. అయితే దీని మీద కూడా ఎవరికి తోచిన తీరున వారు వ్యాఖ్యానిస్తున్నారు. నాడు కాంగ్రెస్ కి అనుకూలంగా జగన్ కామెంట్స్ చేసినా ఆ పార్టీ పెద్దల నుంచి ఎలాంటి పాజిటివ్ రియాక్షన్ రాలేదని అంటున్నారు పైగా బీజేపీకి యాంటీ అన్న ఫీలింగ్ ని కొందరు పనిగట్టుకుని ప్రచారం చేశారు అని అంటున్నారు. దాంతోనే ఈసారి అంతకు మించి కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు ఈవీఎంల మీద డౌట్లు వ్యక్తం చేస్తున్నా జగన్ రియాక్ట్ కాలేదు అని అంటున్నారు. ఇక మరో విషయం ఏమిటి అంటే దేశంలో బీజేపీ బలం అంతకంతకు పెరుగుతోంది అన్న సత్యం కూడా అందరికీ అర్థం అవుతోంది. దాంతో బీజేపీకి ఈ సమయంలో ఎందుకు ఎదురెళ్ళడం అన్న ఆలోచన కూడా ఉండి ఉండవచ్చు అని అంటున్నారు. పైగా దేశంలో జరిగిన పరిణామాల మీద రియాక్ట్ కావాల్సినంత అవసరం కానీ అగత్యం కానీ లేదు అని భావించి ఉండొచ్చు అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే కాంగ్రెస్ కానీ ఇండియా కూటమి కానీ అనుకున్నంతగా గ్రాఫ్ పెంచుకోకజూ రేపూ పోవడం కూడా ఆ వైపుగా ఆలోచనలు చేయకపోవడానికి మరో కారణం అంటున్నారు. వీటిని పక్కన పెడితే ఏపీలో అధికార టీడీపీ కూటమికి ఈ రో కూడా అసలైన ఆల్టర్నేషన్ అంటే అది కచ్చితంగా వైసీపీయే అన్న భావన ఉంది. దానిని కాపాడుకుంటూ ఏపీ రాజకీయాల మీద ఫుల్ ఫోకస్ పెడితే ఫ్యూచర్ లో ఏది ఎలా జరిగితే అలా అన్నట్లుగానే వైసీపీ అధినాయకత్వం ఉంది అని అంటున్నారు. అందుకే జాతీయ రాజకీయాల మీద రియాక్ట్ కానవసరం లేదని భావించే ఈ విధంగా సైలెంట్ అయ్యారు అని వ్యాఖ్యానిస్తున్నారు.

# రూ.100 కోట్లు ఇవ్వొద్దని అదానీకి లేఖ రాశాం...

మొదటి పేజి తరువాయి



అమెరికాలో కేసు తదితర పరిణామాల నేపథ్యంలో అదానీ నుంచి రూ.100 కోట్లు స్వీకరించకూడదని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అనవసర వివాదాల్లోకి తెలంగాణను లాగవద్దని విజ్ఞప్తి చేశారు. ఈరోజు ఆయన ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. విమర్శల దృష్ట్యా ఈ విరాళం తిరస్కరించినట్లు వెల్లడించారు. అదానీ విషయమై కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా చర్చ సాగుతోందన్నారు. అమెరికాలో కేసు నమోదు కావడంతో ఈ చర్చ సాగుతోందన్నారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం కూడా నిధులు సేకరించిందని ప్రచారం చేస్తున్నారని, కానీ ప్రభుత్వ ఖాతాలోకి ఎవరి నుంచి డబ్బులు రాలేదన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు వస్తున్నట్లు చెప్పారు. నిబంధనల మేరకు తమ ప్రభుత్వం టెండర్లను పిలిచి ప్రాజెక్టులు ఇస్తోందని వెల్లడించారు. దేశంలోని ఏ సంస్థకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. అంబానీ, అదానీ, టాటా.. ఇలా ఎవరికైనా తెలంగాణలోనూ వ్యాపారం చేసుకునే హక్కు ఉంటుందన్నారు. సీఎస్ఆర్ కింద మాత్రమే అదానీ గ్రూప్ స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు ఇచ్చిందని స్పష్టం చేశారు. కానీ ఈ రూ.100 కోట్లను సీఎం, మంత్రులకు ఇచ్చినట్లుగా ప్రచారం చేయడం విడ్డూరమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అదానీ ఇస్తామన్న రూ.100 కోట్లను స్వీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా లేదని తేల్చి చెప్పారు. ఈ మేరకు లేఖ రాసినట్లు చెప్పారు.

**స్పీకర్ కుమార్తె పెళ్లి కోసం ఢిల్లీకి వచ్చానన్న సీఎం :-**

లోక్ సభ స్పీకర్ కుమార్తె వివాహం కోసం తాను ఢిల్లీకి వచ్చినట్లు చెప్పారు. ప్రస్తుత తన ఢిల్లీ పర్యటనకు రాజకీయాలకు సంబంధం లేదన్నారు. పార్లమెంట్ సమావేశాలపై రేపు ఎంపీలతో చర్చిస్తామన్నారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి రేపు రాష్ట్ర సమస్యలను కేంద్రానికి వివరిస్తామన్నారు. కొంతమంది తాను 28సార్లు ఢిల్లీకి వచ్చినట్లు చెబుతున్నారని, కానీ వారిలా పైరవీలు చేయడానికో... బెయిల్ కోసమో తాను ఢిల్లీకి రావడం లేదన్నారు. కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవడం కోసం వస్తున్నామన్నారు. అవసరమనుకుంటే ఢిల్లీకి ఎన్నిసార్లైనా వస్తానన్నారు.

## అల్పపీడనం, వాయుగుండం అంటే ఏమిటి?
## తుఫాన్లనీ ఒక్కచోటే ఎందుకు పుడుతున్నాయి?

మొదటి పేజి తరువాయి

ఎక్కువ గాలులుంటే అధిక పీడనం.. తక్కువ గాలులుంటే అల్పపీడనం

ఎక్కువగా గాలులు ఉండే ప్రాంతాన్ని అధిక పీడనం అంటారు నిపుణులు. అతి తక్కువ గాలులు ఉంటే దాన్ని అల్పపీడనంగా పరిగణిస్తారు. గాలుల కదలికలో మార్పులు జరగడం వల్లే ఈ రెండు పీడనాలు ఏర్పడతాయి. ఈ గాలిలో కూడా రెండు రకాలు ఉంటాయి. అవి వేడి గాలి, చల్లని గాలి. ఈ గాలులు భూమ్మీద, సముద్రాల మీద వ్యాపించి ఉంటాయి. వేడిగాలి తేలికగా ఉండి పైకి చేరుతుంది. చల్లగాలి నీటి తేమ కారణంగా భూ ఉపరితలంపై ఉంటుంది. సముద్ర ఉపరితలం వేడెక్కడం వల్ల చల్లగాలిలోని తేమ ఆవిరై.. గాలులు వేడెక్కి..తేలికగా మారి పైకి చేరుతాయి. గాల్లో ఉండే నీటి ఆవిరి కూడా పైకి చేరి ఘనీభవించి మంచు స్ఫటికాలుగా మారుతుంది. దీన్నే అల్పపీడనం అంటారు. అంటే గాలులు తక్కువ ఉన్న ప్రదేశమని అర్థం. ఈ క్రమంలో చుట్టూ ఉన్న గాలులు అల్పపీడనం వైపు వీస్తాయి. ఆ వీచే గాలులతో పాటు మేఘాలు కూడా పయనించి చల్లబడి వర్షాలు కురుస్తాయి.

అల్పపీడనం తీవ్రమైతే వాయుగుండం


ఆ గాలుల మొత్తం ఇంకా ఎక్కువగా ఉంటే.. అల్పపీడనం ఉన్న చోట గాలులన్నీ కలిసి ఒక వలయాకారంలో తిరుగుతూ ఉంటాయి. పైన ఉన్న మేఘాల నుంచి వర్షాలు కురుస్తాయి. మొత్తంగా అల్పపీడనం మరింత తీవ్రమైతే వాయుగుండంగా మారుతుంది. అది మరింత బలపడితే తుఫాన్‌గా వృద్ధి చెందుతుంది.

నీటి ఆవిరిని తుఫాన్లు సంగ్రహిస్తాయి :- సముద్రంలో వేడెక్కిన నీటి ఆవిరిని తుఫాన్లు సంగ్రహిస్తాయి. సముద్రంలో ఏర్పడే సుడుల వల్ల చల్లబడి.. దట్టమైన మేఘాలుగా ఏర్పడి తుఫాన్‌తో కలిసి ట్రావెల్ చేస్తాయి. సముద్రంలో సుడుల రూపంలో ఉండే తుఫాన్.. భూ వాతావరణంలోకి రావటాన్నే తీరాన్ని తాకటం అంటారు. తుఫాన్ భూ ఉపరితలాన్ని తాకగానే సుడులు రూపంలో ఉన్న మేఘాలు విచ్ఛిన్నమై భారీ వర్షాలు కురుస్తాయి. సుడులకు కారణమైన గాలులు తీరంపైకి గంటలకు 61 నుంచి 250 కిలోమీటర్ల కంటే వేగంగా ప్రయాణించగలవు.

తుఫాన్లు పుట్టేది అండమాన్ పరిసరాల్లో :--దక్షిణ భారతదేశంలోని తూర్పు తీరం వరుస తుఫాన్లతో తల్లడిల్లుతూ ఉంటుంది. అక్టోబర్ వచ్చిందంటే చాలు తీర ప్రాంతంలోని ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతూ ఉంటారు. ఎంత పెద్ద వరద వచ్చి ముంచేస్తుందోనని భయపడుతూ ఉంటారు. ఇక ఏటా అక్టోబర్, డిసెంబర్ మధ్య చెన్నై నగరం కష్టాలు చెప్పనలవి కావు. తమిళనాడుని ఆనుకుని ఉన్న రెండు తెలుగు రాష్ట్రాలపై ప్రభావం చూస్తూనే ఉంటాం.. ఇక ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, బంగ్లాదేశ్ వరకు అట్టుడికించే తుఫాన్లు పుట్టేది తమిళనాడు సమీపంలోని అండమాన్ పరిసరాల్లోనే.. అందుకు కారణం అక్కడి వాతావరణంలో ఉన్న పరిస్థితులే కారణమంటున్నారు వాతావరణ శాఖ నిపుణులు. నైరుతి రుతుపవనాల నిష్క్రమణతో దేశంలో కొనసాగే ఇంట్రా ట్రోపికల్ కన్వర్జెన్సీ జోన్ దక్షిణాది వైపు వచ్చేస్తుంది. దీంతో బంగాళాఖాతంలోని ఉత్తర ప్రాంతంలో వాతావరణం పొడిగా మారుతుంది. దీనికి తోడు ఈశాన్య రుతుపవనాలు బంగాళాఖాతం మీదుగా పయనించేటప్పుడు ఉత్తర ప్రాంతంలో జలాలు చల్లగా మారుతాయి.

## పార్లమెంట్ లో పోలవరం చర్చకు టీడీపీ వైసీపీ సై !

మొదటి పేజి తరువాయి



మూడు శాతం మాత్రమే జరిగాయని అంటున్నారు. దాంతో ఎవరి హయాంలో ఎంతెంత నిర్మాణం సాగింది. కారణాలు ఏమిటి అన్న దాని మీద పార్లమెంట్ లో చర్చ సాగాలని ఆయన కోరుకుంటున్నారు అని తెలుస్తోంది. దాంతో పాటు పెండింగులో ఉన్న విభజన హామీల మీద చర్చకు టీడీపీ ఎంపీలు సిద్ధపడుతున్నారు. ఇక వైసీపీకి సంబంధించి లోక్ సభలో ఆ పార్టీ నేత అయిన మిధున్ రెడ్డి తాము కూడా పోలవరం మీద చర్చను పార్లమెంట్ లో లేవనెత్తుతామని అంటున్నారు. అయిఎత పోలవరం ఎత్తు తగ్గింపు అన్న దాని మీద ఎన్నో అనుమానాలు ప్రజలలో ఉన్నాయని అందువల్ల దాని మీద కేంద్రం సరైన వివరణ ఇవ్వడం కోసం చర్చిస్తామని చెబుతున్నారు. ఎత్తు తగ్గిస్తే పోలవరం ప్రాజెక్టు బహుళార్థక సాధక ప్రాజెక్టు గా ఉండదని దాని వల్ల ఎక్కువగా ఉపయోగం ఉండదని ఆయన అంటున్నారు. అంటే పోలవరం ఎత్తు తగ్గింపు అన్న దాని మీద టీడీపీ కూటమిని ఇరకాటంలో పెట్టడానికి వైసీపీ ఈ చర్చను కోరుకుంటోందా అన్నది అంతా ఆలోచిస్తున్నారు. అలాగే టీడీపీ పోలవరం మీద చర్చ అంతా వైసీపీ అయిదేళ్ళ ఏలుబడిలో ఏ ఒక్క పనీ చేయకుండా సర్వనాశనం చేశారు అని చెప్పడానికేనా అన్నది కూడా చర్చిస్తున్నారు. అయితే అలా కాకుండా రెండు పార్టీలు కలసి కేంద్రాన్ని పోలవరం ఎప్పటిలోగా పూర్తి చేస్తారు అని నిగ్గదీయాలని జనాలు కోరుతున్నారు. అంతే కాదు పోలవరం ఎత్తు తగ్గించకుండా పాత డిజైన్ ప్రకారమే నిర్మించాలని కూడా కోరుతున్నారు. ఇక ఏపీకి విభజన హామీలు ఎన్నో ఇచ్చినా ఆచరణకు ఏ ఒక్కటీ నోచుకోలేదు, అందువల్ల వాటి మీద ఏపీకి చెందిన లోక్ సభ రాజ్యసభ సభ్యులు 36 మంది పట్టు బట్టాలని కోరుతున్నారు. అంతే తప్ప తమ రాజకీయాల కోసం పార్లమెంట్ లో చర్చను కోరితే ఏపీ ప్రయోజనాలకే చివరికి విఘాతం కలుగుతుందని అంటున్నారు.

## జైలుకెళ్తే సీఎం కావొచ్చని కేటీఆర్ భావిస్తున్నారు..
## కానీ ఆ ఛాన్స్ కవిత కొట్టేశారు: రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ కుటుంబం అదానీ సంకలో దూరిందని విమర్శించారు. కానీ ఇప్పుడు తమపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అదానీకి పలు ప్రాజెక్టులు కట్టబెట్టారని వివరించారు. వాటిపై విచారణకు సిద్ధమా అని సవాల్ చేశారు. కేటీఆర్ జైలుకెళ్లాలని తహతహలాడుతున్నారన్నారు. 'నేను మొన్న ఓ పెపర్లో చూశాను... జైలుకు వెళ్లి వారంతా (సీఎం) అయ్యారని భావిస్తున్నాడు. ఆ లెక్కన మొదట వారి (కేటీఆర్) చెల్లెలు జైలుకు వెళ్లారు. అలా కూడా కేటీఆర్‌కు అవకాశం రాదు. అలాంటి అవకాశం ఏదైనా ఉంటే ఇప్పటికే ఆ ఛాన్స్ ఆయన చెల్లెలు కొట్టేసింది. కేసీఆర్ ఫ్యామిలీలో సీఎం పదవి కోసం పోటీ ఎక్కువగా ఉంది. ఆ ఫ్యామిలీలో పోటీని తట్టుకోలేక మాపై ఏడుపు' అని సీఎం మండిపడ్డారు. కేటీఆర్‌అమెరికాలో చదువుకున్నాడు... పదేళ్లు మంత్రిగా పని చేశాడు... కాస్త ఆలోచించి మాట్లాడాలని సూచించారు. మహారాష్ట్రలో గొప్ప విజయం సాధించామని బీజేపీ చెబుతోందని, కానీ రెండు లోక్ సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తించాలన్నారు. కర్ణాటకలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు, బెంగాల్‌లో ఆరు నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగితే బీజేపీ ఎక్కడా గెలవలేదన్నారు. మహారాష్ట్రలో మీ ప్రభుత్వం మరోసారి నెగ్గింది... ఝూర?ండ్‌లో తమ ప్రభుత్వం మరోసారి నెగ్గింది... ఇందులో బీజేపీ సంబరాలు చేసుకోవడానికి ఏముందని ప్రశ్నించారు.

## అల్లుడు, అన్న, తమ్ముడి కోసమే రేవంత్ పనిచేస్తుండు..
## ప్రజల కోసం కాదు.. మండిపడ్డ కేటీఆర్

మొదటి పేజి తరువాయి



లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారని గుర్తుచేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుందని.. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని మండిపడ్డారు. ఫార్మా విలేజ్ ఎవరి కోసమని కేటీఆర్ ప్రశ్నించారు. తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదని విమర్శించారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుందని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఎస్ సి ఆర్ ఎంప్లాయిస్ సంఘ్ యూనియన్ ఎన్నికల ప్రచారం జోరు

### ప్రచారంలో పాల్గొన్న డివిజనల్ మరియు బ్రాంచ్ సెక్రటరీ అరుణ్ కుమార్



తెలంగాణ స్టేట్ బ్యూరో, శివకుమార్, ( శుభోదయం న్యూస్): నార్త్ లాలాగూడ రైల్వే క్వార్టర్స్ లో ఎస్ సి ఆర్ ఎంప్లాయిస్ సంఘ్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ కార్యక్రమంలో డివిజనల్ సెక్రెటరీ అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ రైల్వే కార్మికులకు



అనేక ఫలాలు, సాధించి పెట్టింది కేవలం ఎంప్లాయిస్ సంఘ్ మాత్రమే అని గుర్తు చేశారు. మరి అలాంటి యూనియన్ ని ఈ ఎన్నికల్లో ప్రతి ఎంప్లాయ్ తప్పనిసరిగా పాల్గొని అఖండ మెజారిటీతో గెలిపించుకొని తమ డిమాండ్లను సాధించుకోవాల్సిందిగా కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో టి. డి. సత్యవాణి ఎ జి ఎస్ ఎస్ సి ఆర్ ఇ సంఘ్ , మేడిశెట్టినరేష్, సిఎంసి మెంబర్ , వర్కింగ్ చైర్మన్ బ్రాంచ్ ,జె.చంద్రకళ బి ఇ సి ఎస్ సి ఆర్ సంఘ్ , విజయ జగదీషన్, మానస, అనుప్రియ, ప్రేమలత, రాకేష్ యాదవ్, శివకుమార్, రవి ప్రతాప్, లఖన్ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ కార్యక్రమం



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో – హనుమాద్రి బాలా గౌడ్, (శుభోదయం న్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో శ్రీ అయ్యప్ప దేవాలయంలో కావేరి గారి వెంకటరెడ్డి గురు స్వామి ఆధ్వర్యంలో 18వ మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నరసారెడ్డి, మాజీ హౌసింగ్ చైర్మన్ భూమిరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, కౌన్సిలర్లు మహిళా భక్తులు అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప నామస్మరణతో పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా కొనసాగించారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## అయ్యప్ప భక్తుల కోసం సొంత నిధులతో బోరు వేయించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల: (శుభోదయం న్యూస్):అయ్యప్ప స్వామి మహా దీక్షలో భాగంగా గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామ పరిధిలోని శివాలయంలో ఉంటున్న స్వాముల విజ్ఞప్తి మేరకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తన సొంత నిధులతో బోరును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోమవారం స్వాములతో కలిసి ఈ బోరు పనులను ప్రారంభించారు. అనంతరం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆ అయ్యప్ప స్వామి కృపతో మండల నియోజకవర్గ ప్రజలు ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి తుపాకుల రాజు మల్లేష్ గౌడ్, ,నక్క వెంకటేష్ గౌడ్ ,శ్రీకాంత్ రెడ్డి ,విప్ప శ్రీనివాస్ రెడ్డి, ఖ్యాతం బాల్ రెడ్డి ముద్రిక చారి ,భార్గవ్ చారి, గుంటగల వెంకటేష్, పోచయ్య కుమ్మరి వెంకటేష్, వాసుదేవ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,చంద్రారెడ్డి సత్యనారాయణ ,సూర్యనారాయణ, కరుణాకర్ గౌడ్, నల్తూరి యాదగిరి, అయ్యప్ప స్వాములు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గుమ్మడిదల వరకు బస్సులను పొడిగించండి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల: (శుభోదయం న్యూస్) : గుమ్మడిదల వరకు ఆర్టీసీ బస్సులను పొడిగించాలని కోరుతూ జీడిమెట్ల డిపో మేనేజర్ కు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రానికి చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు,విద్యార్థులు గుమ్మడిదల కేంద్రానికి చేరుకొని బస్సు లలో ప్రయానిస్తుంటారు.అయితే ఇక్కడి నుండి రోజువారీగా కేవలం కొద్దిపాటి సంఖ్యలోనే ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి.కళాశాలకు వెళ్ళే విద్యార్థులకు సరైన బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారు.కొన్ని బస్సు లలో ఫుట్ బోటింగ్ లో విద్యార్థులు ప్రయాణించాల్సి వస్తుంది.. ఈ విషయాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే సానుకూలం గా స్పందించి సోమవారం జీడిమెట్ల డిపో మేనేజర్ కు బస్సులను పొడిగించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ,ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని బొంతపల్లి వరకు వస్తున్న ఆర్టీసీ ఆర్డినరీ బస్సులను గుమ్మడిదల మండల కేంద్రం వరకు పొడిగించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ ..అతి త్వరలోనే బస్సులను పొడిగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకుల సత్యనారాయణ, వాసుదేవ రెడ్డి, బుచ్చగారి చంద్రారెడ్డి, సూర్యనారాయణ, నల్తూరు యాదగిరి, బక్కసత్యనారాయణ, ఉదయ్ సాగర్ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు పరిశీలన



పటాన్చెరు: (శుభోదయం న్యూస్) : పటాన్ చెరువు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కావలి వీరేశం అధ్యక్షతన పటాన్చెరు నుండి ఇంద్రేశం మీదుగా పెద్ద కంచర్ల వరకు వెళ్ళు రోడ్డు ధ్వంసం అయిపోయి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఆ యొక్క సమస్యపై మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా, యాత్ర కన్వీనర్ నర్సింగ్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డ పుణ్యవతి, అల్లం రాజరెడ్డి, జిన్నారం మండల అధ్యక్షులు జగన్ రెడ్డి, పటాన్చెరువు పట్టణ అధ్యక్షులు నరేష్,మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ధనంజయ గౌడ్, మల్లేశం యాదవ్, బాలరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు గణపతిరాజు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సురేష్, బిక్షపతి, కృష్ణ, నాగరాజు,పవన్, సీనియర్ నాయకులు శక్తి కేంద్రం ఇన్చార్జిలు అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలం తిమ్మరెడ్డి తండా గ్రామానికి చెందిన దరావత్ శారద 28 సంవత్సరాలు గత కొన్ని రోజుల నుండి కడుపు నొప్పితో బాధపడుతుంది. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స చేయించిన తగ్గలేదు అని,ఈనెల తేదీ 24 నాడు శారద భర్త బర్రె లను పొలంలో కట్టి వెయ్యటానికి పొలానికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూడగా శారద ఇంట్లో ఉరి వేసుకొని ఉన్నది. వెంటనే ఆమెను ఎల్లారెడ్డి లోని ప్రభుత్వా ఆసుపత్రి తీసుకెళ్లగా అక్కడ డాక్టర్ పరిశీలించి అప్పటికే చనిపోయింది అని తెలిపినారు. అని శారద భర్త దేవ్సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపినారు.మృతురాలు కి ఇద్దరు పిల్లలు కలరు .

## రోడ్డు ప్రమాదం పై కేసు నమోదు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- ముహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన ధర్మారెడ్డి గారి వెంకటరెడ్డి గత కొన్ని రోజుల నుండి డీసీఎం నడుపుకుంటూ కామారెడ్డి లో ఉంటున్నాడు. అయితే అతని పొలంలో పండిన వడ్లను తూకం వేయడానికై ఈనెల తేది 16 నాడు కామారెడ్డి నుండి తన బైక్ పై మమ్మద్ నగర్ వెళుతుండగా, మార్గ మధ్యలో హాజీపూర్ గ్రామం దాటిన తర్వాత ఎదురుగా ఒక వ్యక్తి తన బైకును అతివేగంగా ఆజాగ్రత్తగా నడిపి వెంకట్ రెడ్డి కి ఢీకొట్టడంతో వెంకటరెడ్డి గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొంది ఆ తర్వాత వచ్చి ఫిర్యాదు చేయగా ఇట్టి విషయమై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపినారు.

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు సీనియర్ల ఫిర్యాదు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- గాంధీభవన్లో ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పై ఆ నియోజకవర్గ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కి ఫిర్యాదు చేశారు. పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు లేకుండా ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి పదవులు ఇస్తున్నారని ఆరోపించారు. గత 20 ఏళ్లుగా పార్టీకి పనిచేస్తున్న వారిని కనీసం గుర్తించడం లేదని, ఆవేదనతోఎవరన్నా ఎదురు మాట్లాడితే గూండాగిరి చేస్తూ దూషిస్తున్నారని ఆరోపించారు. లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ విచారణ చేపడతామని పార్టీలో కష్టపడ్డ వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

## గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గారి ఆదేశాల మేరకు బ్రిడ్జ్ ఎత్తు పెంపు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్):- ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి గ్రామం వద్ద కళ్యాణి ప్రాజెక్టు వెళ్లే కాలువ పైన ఉన్న బ్రిడ్జ్ వర్షాకాలంలో నీటి ప్రవాహం బ్రిడ్జి పైనుండి పొంగి వెళ్తుంది. కావున అటువైపు ఉన్న గ్రామాలు వెళ్ళుట్ల, వెల్లుట్ల పేట, రత్నాపూర్, తిమ్మారెడ్డి, తిమ్మారెడ్డి తండా, అజాంబాద్, వెల్లుట్ల వెంకటాపూర్, పలు గ్రామాలకు రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారుతుంది.ఈ విషయాన్ని గౌరవ ఎమ్మెల్యే మదన్మోహన్ గారి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్న తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి.విషయం తెలుసుకున్న గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు ఆర్%ఁ%బి అధికారులకు ఆదేశించారు. వెంటనే రోడ్డు భవనాల శాఖ అధికారులు డి ఈ నారాయణ, ఏఈ ఐశ్వర్య కళ్యాణికి ప్రాజెక్టు లోకి వెళ్లే వాగు తిమ్మారెడ్డి దగ్గర ఉన్న వాగు పై బ్రిడ్జ్ ఎత్తు పెంచడానికి కొలతలు తీసుకుని ప్రతిపాదనలు పంపడం జరిగింది.గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ చొరవతో త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతామని, రోడ్డు భవనాల శాఖ అధికారులు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజి జడ్పీటీసీ సామేల్, తిమ్మారెడ్డి గ్రామ అద్యక్షులు జక్కీ కిష్టయ్య తదితరులున్నారు.

## ఖమ్మంలో కుల వివక్షత దారుణం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేధిక జిల్లా కన్వీనర్? బాణోత్? భద్రునాయక్?



ఖమ్మం జిల్లా ప్రతినిధి- వేల్పుల మురళి (శుభోదయం న్యూస్) నవంబర్? 24: మత సామరశ్యానికి చిరునామాగా ఉన్న ఖమ్మం జిల్లాలో కుల వివక్షత జాఢ్యం వెలుగుచూడడం దారుణమని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేధిక జిల్లా కన్వీనర్? బాణోత్? భద్రునాయక్? ఆదివారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కరుణగిరి ప్రాంతంలోని ఒక అపార్ట్? మెంటులో మాత్రమే ఇలాంటి ఉదంతం చోటుచేసుకుందని, మరెక్కడా లేదని భావించడం తప్పని ఖమ్మంలోని చాలా ప్రాంతాలలో వెలుగు చూడని కుల వివక్షత దాగిఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడో హైదరాబాదు లేదా కరీంనగర్?, నిజామాబాద్?, మహబూబ్? నగర్? ప్రాంతాల్లో మాత్రమే మత కలహాలు జరగడం, కుల వివక్షత ఘటనలు చోటుచేసుకోవడం చాలా సార్లు మనం గమనించి ఆశ్చర్యపోతున్నాము. నిజానికి ఇది ఖమ్మంలో కూడా ఎప్పటినుండో కానరాకుండా జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అంటే చిన్నచూపుకు కారణం గత దశాబ్ద కాలం నుంచి బాగా పెరిగిన బీజేపీ ప్రాభల్యం దీనిని ఖమ్మం జిల్లాలోని కుల ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించడమే కాకుండా, దీనిపై ఒక కార్యచరణను రూపొందించాలని కోరారు. మతతత్వ, కులతత్వ, వివక్షను ప్రదర్శిస్తున్న నిందితులను కఠినంగ శిక్షించాలని డిమాండ్? చేశారు.

## ప్రజా సంఘాల బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్




ఖమ్మం జిల్లా ప్రతినిధి – వేల్పుల మురళి (శుభోదయం న్యూస్): ప్రజా సంఘాల బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. స్థానిక గిరిప్రసాద్ భవన్లో సోమవారం ప్రజా సంఘాల సంయుక్త సమావేశం సింగు నర్సింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సంఘాల బలో పేతం తక్షణ కర్తవ్యంగా భావించాలని అన్ని ప్రజా సంఘాల మహాసభలను పూర్తి చేయాలన్నారు. పాలక వర్గాలు అన్ని రంగాల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని రైతు కార్మిక, యువజన, మహిళా వ్యతిరేక ప్రణాళికను పాలకులు అమలు చేస్తున్నారన్నారు. వ్యవసాయ రంగం రోజు రోజుకు సంక్షోభంలోకి మారుకుపోతుందని పాలకులు ఎవరైనా కార్పొరేట్ సెక్టార్కు ఇచ్చిన ప్రాధాన్యత వ్యవసాయ రంగానికి ఇవ్వడం లేదన్నారు. రైతులు అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బలమైన రైతాంగ ఉద్యమ నిర్మాణం అరుగాలన్నారు. కార్మికుల పరిస్థితి దయనీయంగా తయారైందని అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల ఆదాయం తగ్గి ఖర్చులు పెరిగాయని ప్రసాద్ తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలకు నియంత్రణ లేదని మోడీ సర్కార్ సామాన్యులను పట్టించుకోకుండా పాలన సాగిస్తుందని ప్రసాద్ తెలిపారు. వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన జాతీయ ఉపాధి హామీ చట్టానికి తిలోదకాలు ఇచ్చేందుకు మోడీ సర్కార్ ప్రయత్నిస్తుండన్నారు. రెండు దశాబ్దాలుగా జాతీయ ఉపాధి హామీ చట్టం కార్మికుల పాలిట వరంగా మారిందని కాని ప్రస్తుత ప్రభుత్వం కేటాయింపులు తగ్గించి వ్యవసాయ కార్మికులను ఇబ్బందులు పెడుతుంచన్నారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాలంటూ తొలిసారి అధికారంలోకి వచ్చిన మోడీ ఈ పదేళ్లలోనూ కోటి ఉద్యోగాల కల్పన చేయలేకపోయారని ఆయన ఆరోపించారు. రిటైర్మెంట్లో తప్ప రిక్రూట్ మెంట్లు లేని ప్రస్తుత పరిస్థితుల్లో యువజన విద్యార్థి, మహిళా సంఘాల సంఘటిత పోరాటాలు అవసరమన్నారు. బలమైన ఉద్యమ నిర్మాణం జరిగినప్పుడే ప్రజా సంఘాలు బలపడతాయని ప్రసాద్: కలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ కె జానిమియా తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ ఏఐఎస్.ఎఫ్. ఎఐవైఎఫ్ నాయకులు ఇటి కాల రామకృష్ణ, శ్రావణి. రేసు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సకల జన భోజనాలను జయప్రదం చేద్దాం



ఖమ్మం జిల్లా ప్రతినిధి – వేల్పుల మురళి (శుభోదయం న్యూస్) : మానవత్వం అనే కులం గుణం కలిగిన మంచి మనసుల సకల జనుల భోజనాల ను జయప్రదం చేయాలని గిరిజన సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు . సోమవారం నాడు ఎన్ఎస్పీ క్యాంపులో గల బంజారే భవన్లో గిరిజన సంఘాల జేఏసీ సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో సేవాలాల్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ కిషన్ నాయక్ , ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి రవిచంద్ర చౌహన్ తదితరులు మాట్లాడుతూ కులాల పేరిట మనుషులను వేరు చేయటం మతాల పేరిట వేరు చేయటంఏ రూపం ల్లో జరిగిన ప్రజాస్వామ్యవాదులు మానవత్వం కలిసిన మంచి మనసులు నిరసించాలని వారు పిలుపునిచ్చారు . మానవత్వం కూడినటువంటి మనుషులందరు కలియకే జనం భోజనాలని వారు అన్నారు . డిసెంబర్ 1 సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో నడిచే జన భోజనాలలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు . ప్రత్యామ్నాయ సాంస్కృతిని పెంపొందించి కుల నిర్మూలన చైతన్యంతో ఈ కార్యక్రమంలో గిరిజన పెద్దలు ప్రజలు ఉద్యోగులు అందరూ భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు . ప్రజల ఐక్యతతోనే గిరిజన సమస్యలు పరిష్కారం అవుతాయని దానికి సమాజం కూడా ఆమోదించాలని వారు అన్నారు . అన్ని కులాల ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు కుల భోజనాలకు వెళ్లి కుల గొప్పతనాన్ని చాటింపు వేయటం రాజ్యాంగ విడుదూరం వారు సందర్భంగా విమర్శించారు . రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ప్రజా ప్రతినిధులు కుల మత కార్యకలాపాలకు దూరంగా ఉండవలసిన అవసరం ఉందని వారు విజ్ఞప్తి చేశారు . డిసెంబరు ఒకటి ఆదివారం నాడు బల్లేపల్లిలో మలీదు జగన్ గారి తోటలో జరిగే సకల జన భోజనాలను జయప్రదం చేయాలని వారు ఖమ్మం ప్రజలకు పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ , ఎల్ ఎ పి ఎస్ ఇంచార్జ్ బానోత్ రంజిత్ నాయక్ , బొల్లి రాములు , ఏఐబిఎస్ఎస్ బానోత్ బిక్కు నాయక్ , గిరిజన సమైక్య నాయకులు బోడ వీరన్న , సేవాలాల్ సేన నాయకులు రాజకుమార్ , సాయి నాయక్ , జగదీష్ నాయక్ , సురేష్ నాయక్ , శరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .

## జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకల కు ముస్తాబ్ అవుతున్న అయ్యప్ప స్వామి దేవాలయం



జిన్నారం: (శుభోదయం న్యూస్) : అనునిత్యం భక్తుల అనుకున్న కోరికలు నెరవేరడంతో అయ్యప్ప దేవాలయంలో మాలాధారణ వేసుకునే వారి సంఖ్య పెరుగుతున్నది జిన్నారం మండలంలో ఏకైక అయ్యప్ప దేవాలయం ఊట్ల గ్రామంలో ఉన్నందున చుట్టుపక్కల గ్రామా ప్రజలు అయ్యప్ప భక్తులకు కోరుకున్న కోరికలు ఫలితాలు ఇవ్వడం జరుగుతుందని భావిస్తున్నారుడిసెంబర్ 6వ తేదీ నాడు సాయంత్రం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు చేసుకోవడానికి ముస్తాబ్ అవుతున్న అయ్యప్ప స్వామి దేవాలయం ప్రతి అయ్యప్ప భక్తులు సహాయ సహకారాలతో పాటు ఈ ఆలయం నెలకొల్పడం ఎంతో ఆనందాన్ని కల్పిస్తుందని భావిస్తున్నాం కావున మహా పడి పూజకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయగలరని మనవి చేస్తున్నాము.

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఆహ్వానించిన ఊట్ల గ్రామ నాయకులు




జిన్నారం: (శుభోదయం న్యూస్) : 28 గురువారం నాడు 12 గంటలకు ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సంఘ భవనం ప్రారంభోత్సవం కార్తీక మాస వనభోజనంకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని ఉట్ల మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ ఉట్ల సుంకరబోయిన మహేష్,ఉట్ల ప్రధాన కార్యదర్శి పూజారి భిక్షపతి ముదిరాజ్,దాదిగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దాది రమేష్, గ్రామ పెద్దలు గంట నందకుమార్, సాగర్, బోగురు సత్యనారాయణ, పూజారి బిక్షపతి,పూజారి శ్రీనివాస్,బుషు గారి బిక్షపతి, చిరుమని మల్లేష్,నీరుని ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# చరవాణీలు..రికవరీ




పాపన్నపేట,మండల రిపోర్టర్ -రవి(శుభోదయం న్యూస్):ఎక్కడైనా సెల్ ఫోన్ పోయినా, చోరీకి గురైన వెంటనే ప్రజలు స్థానిక ఠాణాలో తక్షణం ఫిర్యాదు చేయాలని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఇటీవల వివిధ ప్రాంతాలలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న ముగ్గురు బాధితులకు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు.సోమవారం వారికి ఠాణాలో మూడు చరవాణీలు అందజేశారు.సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ అయినట్లు పేర్కొన్నారు.ఫోన్ పోయినా వెంటనే స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## నూతన గృహ ప్రవేశ వేడుకల్లో మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి....



దోమ, మండల రిపోర్టర్ విజయ్ (శుభోదయం న్యూస్ ): దోమ మండల కేంద్రంలోని వార్డ్ సభ్యులు డప్పు రమేష్ యాదయ్య ల నూతన గృహ ప్రవేశం హెూమం కార్యక్రమం లో పాల్గొన్నారు.వార్డ్ సభ్యులు బండి సాయి, మైను,నరేష్,చోటు తదితరులు పాల్గొన్నారు

## మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి
## మాల మహానాడు జిల్లా అధ్యక్షులు వెంకటయ్య



దోమ మండల రిపోర్టర్ విజయ్ (శుభోదయం న్యూస్ ): డిసెంబర్ ఒకటో తేదీన హైదరాబాద్ లో జరిగే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు వెంకటయ్య అన్నారు.సోమవారం దోమ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందర మాలల సింహగర్జన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాలల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే సింహగర్జనకు ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటయ్య, బాలరాజ్,శ్రీనివాస్,శేఖర్, హనుమంతు,అంజిలయ్య,గంగపురి,నర్సిములు, మహేందర్,నర్సిములు,నవీన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోత్కపల్లి పోలీస్ స్టేషన్
## సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాసులు పెద్దపల్లి డీసీపీ చేతన తో కలిసి సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ సందర్శించి రికార్డు లు చెక్ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదు ల విషయం లో వెంటనే స్పందించి




విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. సిబ్బంది తో మాట్లాడివారు చేసే విధులు మరియు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం జరిగింది. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని, రాబోయే ఎన్నికల సంబందించి సమస్యాత్మక గ్రామాలు, ట్రబుల్ మంగర్స్ వివరాలు ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు, డిసి లు, సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను, ఇంపార్టెంట్ పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. గ్రామాలలో, ప్రధాన కూడాళ్ళ వద్ద విజబుల్ పోలీసింగ్ ఉండాలి, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలి. గంజాయి మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామాలలోని ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుంది అదేవిదంగా ప్రజల తో మంచి సత్సంబంధాలు ఏర్పరచుకుని ప్రతిష్ట మైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం మంచిదని అన్నారు. గంజాయి,మత్తు పదార్థాల, పిడియస్ రైస్, గుడుంబా సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, చట్టం వ్యతిరేకమైన కార్యకలా పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ , సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ అశోక్ రెడ్డి ఉన్నారు.

## ప్రైవేటు పాఠశాలల ఆగడాలపై ఎంఈఓ కు ఫిర్యాదు
### నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్
### పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) రామగుండం కార్పొరేషన్ లో ప్రైవేటు స్కూల్లలో వ్యవహరిస్తున్న తీరుపై ఈరోజు మండల విద్యాధికారికి నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ ఫిర్యాదు చేశారు ప్రవేటు పాఠశాలలో వారి ఇష్టం వచ్చినట్లుగా ఫీజులు వసూలు చేస్తున్నారని పాఠశాల ప్రాంగణంలో క్రీడా మైదానం కూడా లేకుండా మరియు పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచకుండా, ఐఐటీ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ దానికి సంబంధించిన ఉపాధ్యాయులు లేకున్నా పాఠశాలలు నడిపిస్తూ పిల్లల భవిష్యత్తు ఇబ్బందిగా మారుస్తున్నారన్నారు సెలవు దినం కూడా వారి పాఠశాల ర్యాంకుల కోసం విద్యార్థినీ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు,ఎలాంటి ప్రభుత్వానిబంధనలు పాటించకుండా ప్రవేట్ పాఠశాలలు వ్యవహరిస్తున్నారన్నారు దీనిపై వెంటనే చర్య తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్%డ% జస్టిస్ మూమెంట్ "రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్,గారు కోరారు వారితో ఉపాధ్యక్షులు కర్రావుల రామరాజు, కమిటీ సభ్యులు ఉన్నారని తెలిపారు.

## గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ శ్లోకాల పోటీలు
### ముఖ్య అతిథిగా వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్, (శుభోదయం న్యూస్) : స్థానిక కోదండ రామాలయంలో గీతా జయంతి సందర్భంగా గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో గోదావరిఖని శ్రీ కోదండ రామాలయం ఆవరణంలో



చిన్నారి విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ శ్లోకాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ హాజరై చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యా, బుద్దులు నేర్పుతూ వారి దృష్టిని చెడు వైపుగా మరలనీయకుండా భక్తిమార్గం వైపుగా తీసుకువెళ్లడం మంచి ఆలోచన అని అన్నారు. భగవద్గీతలోని శ్లోకాలను పెద్దవారు చదవడం చాలా ఇబ్బందిగా ఉంటుందని అలాంటిది చిన్నారులు చక్కగా భగవద్గీత




శ్లోకాలను చదువుతుంటే నమ్మశక్యంగా లేదన్నారు. ప్రధాన వక్త జంపన సోమరాజు మాట్లాడుతూ భగవద్గీత చదవడం మూలంగా మనిషి జీవనవిధానాన్ని తెలియజేస్తుందని, గీతలో వేదాలు,పురాణాలు,ఇతిహాసాలు, ఉపనిశత్తులు అన్ని బోదించబడుతాయని ప్రతి ఒక్క హిందువు భగవద్గీతను చదవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా వేపూరి రాములు గౌడ్, కాస సత్యనారాయణ,బుర్ర శంకరయ్య,చెరుకు లక్ష్మయ్య లు వ్యవహరించి విజేతలను ప్రకటించారు. ఈ పోటీలో 10 పాఠశాలలకు చెందిన చిన్నారులు పాల్గొనగా భగవద్గీతా కంఠస్థ పోటీలో శిశు స్థాయిలో వాసవ్య విద్యాలయం 1 క్లాస్ విద్యార్థినీ సంస్కృతి, ప్రాథమిక స్థాయిలో శ్రీరామ విద్యానికేతన్ 4 %ష్ట్ర% క్లాస్ విద్యార్థినీ శ్రీమయి, మాధ్యమిక స్థాయిలో కృష్ణవేణి హైస్కూల్ 6 క్లాస్ విద్యార్థినీ బి.అక్షర, ఉన్నత స్థాయిలో శ్రీరామ విద్యానికేతన్ 10 క్లాస్ విద్యార్థినీ సహస్ర లు ప్రథమ బహుమతులను సాధించారు.

## బసంత్ నగర్ కేశోరాం
## ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న సమ్మెకు బిఆర్ఎస్ మద్దతు
### కేశోరాం కార్మికులకు అండగా బి.ఆర్.ఎస్ పార్టీ



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) కేశోరాం కర్మాగారం పర్మినెంట్ యునియన్ గౌరవ అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ చేతగాని తనం వల్లే కార్మికులకు న్యాయం జరగడం లేదు. గతంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం హాయంలో తాము ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కార్మికులకు మెరుగైనా బోనోస్ ఇప్పించాం. కాంట్రాక్టు లు తీసుకోవడంలో ఉన్న శ్రద్ధ కార్మికులు హక్కుల సాధన లో అధికార పార్టీ నాయకులకు లేదు. తొందరగా కార్మికులకు 52 వేల బోనోస్ లు ఫ్యాక్టరీ చెల్లించాలి. లేదంటే బిఆర్ఎస్ తరపున కార్మికుల పక్షాన పోరాటాతమని హెచ్చరిస్తున్నాం. ఎమ్మెల్యే అసమర్థత మూలన , పర్మినేంట్ కార్మిక యునియన్ అధ్యక్షుడు దొంగ నిరహరదీక్ష చేస్తూ కాలయాపన చేసాడు.యాజమాన్యం తో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని కార్మికులకు అన్యాయం చేస్తున్నారు అని చర్చించుకుంటున్నారు.సమ్మె తీవ్రరూపం దాల్చకముందే ఎమ్మెల్యే వెంటనే కార్మికులకు బోనస్ ఇప్పించాలి జాప్యం జరిగితే జరిగే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి.

## విషాదంలోనూ ఇద్దరికీ చూపు ఆయన నేత్రాలు సజీవం



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి (శుభోదయం న్యూస్) : పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన కుందారపు కనకయ్య (85) అనారోగ్యంతో హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతిచెందగా ఆయన నేత్రాలను మృతుని కూతురు పోరండ్ల శారద ఉన్నతంగా ఆలోచించి దానం చేసి స్పూర్తిగా నిలిచారు.కనకయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు. మృతుని నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపు ప్రసాదించవచ్చని ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు అవగాహన కల్పించారు.వెంటనే స్పందించిన రామగుండం కార్పొరేషన్ 38వ డివిజన్ కాంగ్రెస్ బీసీ సెల్ మహిళా అధ్యక్షురాలు పోరండ్ల శారద తన తండ్రి నేత్రాలను దానం చేసింది. శారదతో పాటు కుటుంబ సభ్యులను గాంధీ ఆసుపత్రి వైద్యులతో పాటు ఎన్ వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు అభినందించి, ప్రశంస పత్రాన్ని అందజేశారు. నేత్రదాత మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి, ఇద్దరికీ చూపును ఇవ్వడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులనుపలువురు అభినందించారు.

## పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ ఏఈ



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) :పెద్దపల్లి జిల్లాలో ఏసీబీ అధికారుల దాడులు సంచలనాలు సృష్టిస్తున్నాయి. పెద్దపెల్లి జిల్లా అంతర్గం తాసిల్దార్ కార్యాలయం పై ఏసీబీ అధికారుల దాడులు మరువకముందే.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నీటి పారుదల శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న మరో అధికారి సోమవారం రోజు ఏసీబీ అధికారులకు చిక్కడం సంచలనంగా మారింది. వివరాల్లోకి వెళితే ఎస్సారెస్పీ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ నరసింహారావు ధర్మారం మండలం. దొంగతుర్తి గ్రామానికి చెందిన. శ్రీనివాస్ వద్ద నుండి 20.000వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. కాంట్రాక్టర్ వద్ద నుండి నడిరోడ్డుపై డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ డిఎస్పి రమణమూర్తి తన సిబ్బందితో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.అనంతరం తను పనిచేసే నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఆఫీస్ కి తీసుకువచ్చి విచారణ జరిపారు. ఈ విచారణలో డి.ఎస్.పి రమణమూర్తి తన సిబ్బంది పాల్గొన్నారు.

## డిసెంబర్ 4న పెద్దపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) : డిసెంబర్ 4న నిరుద్యోగ యువతతో పెద్దపల్లిలో జరుగనున్న విజయోత్సవ సభకు అనువైన స్థలాన్ని పకడ్బందీగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు అనువైన స్థలాలైన పెద్ద కల్వల లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని, పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ. ప్రజా పాలన ప్రజా విజయోత్సవం వేడుకలను డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణం లో జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని. ఇందులో భాగంగా డిసెంబర్ 4న పెద్దపెల్లి జిల్లాలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జరుగు తుందని అన్నారు. నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారని. ఈ సభలో గ్రూప్ 4. ఇతర వివిధ పోటీ పరీక్షల. కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని ఎంపిక చేస్తున్నామని అన్నారు. జిల్లాలో ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉంటూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పెద్ద కల్వలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు వెంటనే జరిగేలా చూడాలని. నాణ్యమైన ధాన్యాన్ని త్వరగా కాంటా వేసి కొనుగోలు చేయాలని. ధాన్యం డబ్బులు రైతులకు సకాలంలో చెల్లించేలా వివరాలను ఓపిఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్. సంబంధిత అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

# చెక్కులు..పంపిణీ




పాపన్నపేట,మండల రిపోర్టర్ -రవి(శుభోదయం న్యూస్):సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం కాంగ్రెస్ నాయకులు పాపన్నపేటలో పంపిణీ చేశారు.ముగ్గురికీ చెక్కులు అందజేశారు.ఈకార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి నిటలాక్షప్ప,మాజీ ఎంపిటిసిలు ఆకుల శ్రీనివాస్,బొల్లి మల్లయ్య,మాజీ కో ఆప్షన్ గౌస్,హస్తం నాయకులు,కార్యకర్తలు నరేందర్ గౌడ్,ఖలీమ్,కిషన్ రెడ్డి,కుమ్మరి పోచయ్య,ఆబేద్ హుస్సేన్,లక్ష్మణ్,విటల్, చోటు,లాలయ్య,దుర్గేష్ తదితరులు ఉన్నారు.

# ఒక సేవకుడిగా కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాను

## కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెల్లడి



(శుభోదయంన్యూస్) కావలి: అర్హులైన ప్రతి ఒక్కరికీ నివాస స్థలం ఇస్తామని, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి అభివృద్ధి పై స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు మున్సిపల్ అధికారులు, సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అధికారులు, సిబ్బంది తో సమీక్షా సమావేశం ముగిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో నివాసం వుంటూ, ఓటు హక్కు కలిగి అర్హత ఉన్న ప్రతి ఒక్కరు నివాసం కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 30వ తేదీ లోపల మున్సిపల్ కార్యాలయంలో నివాస స్థలం, కాలనీ కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వం లో అసంపూర్తిగా నిలిచిపోయిన పనులన్నీ త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామని తెలిపారు. కావలి అభివృద్ధికి నిరంతరం నాయకుడు గా కాకుండా సేవకుడు గా సేవ చేస్తానని తెలిపారు. నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో నడపడానికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, జనసేన నాయకుడు పోబ్బా సాయి విఠల్, నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..

# శివ పూజ రుద్రాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న కావలి శాసనసభ్యులు



కావలి: (శుభోదయం న్యూస్) : కావలి పట్టణంలోని 2వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ చెందిన రాజ సుబ్బారావు సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన శివ పూజా రుద్రాభిషేకం కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. శివ పూజా రుద్రాభిషేకం మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రజలకు స్వామి వారి కృపా కటాక్షాలు తప్పకుండా ఉండాలని,స్వామివారి చల్లని చూపు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.అనంతరం ఎమ్మెల్యేను శాలువాతోసత్కరించి తీర్థప్రసాదాలుఅందజేశారు.పై కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కావలి ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ చవల రామకృష్ణ, గాదంశెట్టి వేణు,తిరువీధి ప్రసాద్,టిడిపి నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) :ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధర్మవరం నందు ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు సునీత విద్యార్థులతో నమూనాలను తయారు చేయించి ప్రదర్శించారు ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క ఆలోచన విధానం మరియు ప్రతిభ జాతీయ భావనలతో కలిగిస్తూ జాతి ఐక్యతకు తోడ్పడే విధంగా నమూనాలు ఉన్నాయని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు రాజ్యాంగ హక్కులు బాధ్యతలు మరియు భారత దేశ ప్రజల జీవన విధానంలోని అంశాలతో కూడుకున్న నమూనాలని, సునీత మేడం ప్రోత్సహిస్తూ సృజనాత్మకతను కలిగించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రశంసిస్తూ భవిష్యత్తులో రాజ్యాంగ నిబంధనలు అందరూ పాటించి మెలగాలని ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హిందీ పండిట్ వేణుగోపాల్, హేమలత, శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి హరికృష్ణ, ప్రసాద్ ,నాగేంద్ర నాగరాజు పాల్గొని విద్యార్థులను ఉన్నత స్థాయి భారత వ్యవస్థ కోసం కృషి చేయాలని కోరారు.

# సైబర్ నేరాలపై అవగాహన చేసుకోవాలి : వన్ టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ తప్పక అవగాహన చేసుకోవాలని వన్ టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలపై విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం మైనర్ గా ఉన్న విద్యార్థినిలు జాగ్రత్తగా ఉండాలని, కొత్త వ్యక్తులతో పరిచయం చేసుకొని జీవితాన్ని నాశనం చేసుకోవద్దని తెలిపారు. అదేవిధంగా నిత్యజీవితంలో ఒక భాగమైన సెల్ ఫోన్ కేవలం చదువు కొరకు మాత్రమే సంబంధించిన వాటిని మాత్రమే చూసుకోవాలని, ఇతరత్రా వేరేవి చూసుకున్నట్లయితే జీవితాలు నాశనం అవుతాయని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థిని చదువుకు ప్రాధాన్యత ఇస్తూ, అమ్మానాన్నల కష్టాన్ని గుర్తించాలని తెలిపారు. అప్పుడే కుటుంబానికి, కళాశాలకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు.ఇక సైబర్ నేరాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని, వాటిపైన చక్కటి అవగాహన చేసుకున్నప్పుడే,మన దగ్గర ఉన్న డబ్బు పదిలంగా ఉంటుందని తెలిపారు.సెల్ ఫోన్ లో ఏది పడితే అది సబ్స్క్రైబ్ చేయడం, యాపులను డౌన్లోడ్ చేయడం, పరిచయం లేని వ్యక్తి, వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు తెలియజేయమని చెప్పినప్పుడు ఏ మాత్రమూ స్పందించకూడదని తెలిపారు. సైబర్ నేరాలపై మీ కుటుంబంతో పాటు ఇతరులు కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చక్కటి చదువును కొనసాగిస్తూ ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టాలని తెలిపారు. మీ భద్రత, మీ భవిష్యత్తు మీ చేతిలోనే ఉందని తెలిపారు. అధ్యాపకులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని, మంచి గుర్తింపును పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ తో పాటు, అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ కలిసిన



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):ఉమ్మడి జిల్లాలోని పలువురు తెలుగుదేశం పార్టీ మైనార్టీ సోదరులు ఇటీవల మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా మౌలానా ముస్తాక్ అహ్మద్ ఎంపికైనందుకు ఈరోజు నంద్యాల పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శల్వా తో సన్మానించి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సోదరులు ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని మైనార్టీ సోదరులకు సంబంధించిన పలు సమస్యలపై ఆయనతో చర్చించారు ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ధర్మవరం,పుట్టపర్తి,కదిరి,ఉరవకొండ,నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవారాన్ని సుందరమైన నగరంగా తీర్చిదిద్దడమే మా ప్రధాన లక్ష్యం : మంత్రి సత్య కుమార్ యాదవ్,

## జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణం నందు ప్రధాన కాలువల పూడిక తీయుట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,మరియు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ ధర్మవరం ని స్వచ్ఛ నగరంగా నిర్మించే కార్యక్రమంలో భాగంగా అమృత్ పేస్ వన్ పేస్ టు కింద దాదాపు 62 కోట్ల 68 లక్షల నిధులతో శానిటేషన్ పనుల తో పాటు మంచినీరు అందించే కార్యక్రమాన్ని అదేవిధంగా పట్టణాన్ని సుందరీకరించడం విషయం పైన చిన్న చిన్న మౌలిక సదుపాయాల కల్పన చేయడం అదేవిధంగా హిందూ స్మశాన వాటిక లో బరేల్ గ్రౌండ్ నిర్మాణం ఇటువంటి అనేక కార్యక్రమాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని ధర్మవారాన్ని ఒక స్వచ్ఛమైన నగరంగా సుందరమైన నగరంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని అదేవిధంగా ప్రజలందరూ కూడా భాగస్వాములు కావాలని కేవలం మునిసిపల్ సిబ్బంది లేదా రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తల బాధ్యతే అని కాకుండా ప్రజల భాగ్యస్వామ్యం కూడా ఉంటే మనం కచ్చితంగా ధర్మవరం స్వచ్ఛ నగరంగా చేసుకోవచ్చు ప్రజలు అదేవిధంగా విద్యార్థులలో కూడా అవగాహన కల్పించి మన చుట్టూ ఉన్న పరిసరాలని శుభ్రంగా ఉంచుకోవడం వల్ల వస్తున్న లాభాలేంటి అనే విషయాన్ని అనారోగ్యం బారిన పడకుండా ఉండొచ్చు చుట్టూ వాతావరణం బాగుంటే మన పరిసరాలు శుభ్రంగా ఉంటే విద్యార్థులు చదువు మీద శ్రద్ధ పెట్టడం అనేది ఉంటుంది ఏకాగ్రత కుదురుతుంది ఇలాంటి అనేక కారణాలు ఉన్నాయి దీని మీద ఒక ప్రత్యేకంగా మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ డ్రైవ్ తీసుకోవాల్సిందిగా దీనిలో ఎన్జీవోలని పట్టణంలో ఎన్జీవోలు ఎన్ని ఉన్నాయో అన్నిటినీ ఒకసారి మాట్లాడి అవగాహన కల్పించి ఒక స్పెషల్ డ్రైవ్ తీసుకుని ధర్మవరం పట్టణాని సుందరంగా చేసుకోవడంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు..

# బ్రైట్ జనరల్ కార్డియాక్ కేర్ వైద్యశాలను ప్రారంభించిన డాక్టర్ ఉగ్ర



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని నెల్లూరు రోడ్డు నందు నూతనంగా జి దయాసాగర్, జి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన బ్రైట్ జనరల్ కార్డియాక్ కేర్ వైద్యశాలను ప్రారంభించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించి మంచి గుర్తింపు



తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు,యర్రం రెడ్డి నర్సారెడ్డి, వెంకట్ రెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు, డాక్టర్ గద్దె ఏడుకొండలు, సృష్టి హాస్పిటల్ అధినేత ఎం స్వర్ణలక్ష్మి, కొండిశెట్టి రమణయ్య, పిడుగు శ్రీనివాసులు, వాయి నేను రాఘవ, దర్శి ఏడుకొండలు, ఎస్ వి ఎస్, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# వెల్లివిరిసిన కార్తిక శోభ .. ఆలయాల్లో భక్తుల సందడి



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు ( శుభోదయం న్యూస్) : హిందువులు పవిత్రంగా భావించే కార్తిక మాసంలో సోమవారానికి విశేష ప్రాధాన్యం ఉంది. శుభప్రదమైన ఈ మాసంలో పూజలు, వ్రతాలు, ఉపవాసాలు, వనభోజనాలతో నెలంతా భక్తులు ఆధ్యాత్మిక పరవశం చెందారు. కాగా నవంబర్ 2వ



తేదీన ప్రారంభమైన కార్తిక మాసం నేటి సోమవారంతో ముగుస్తుండటంతో అన్ని శివాలయాల్లో ఆధ్యాత్మిక కోలాహలం నెలకొంది.కార్తిక మాసం చివరి సోమవారం పురస్కరించుకుని మండలంలోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. ఆలయాలు భక్తుల దీపారాధనలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నాయి. వేకువజాముననే భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. పురాతన శైవక్షేత్రం సత్రశాలలో భక్తులు మల్లికార్జునుని దర్శించుకుని తరించారు.కృష్ణా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి కార్తిక దీపాలను వెలిగించారు. స్వామివారి మూలవిరాట్ కు అభిషేకాలు నిర్వహించారు.ఆలయాల్లో ప్రదోషకాలంలో భక్తులు కార్తిక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

# పత్తి కొలుగోలు చేయాల్సిన బాధ్యత కాటన్ కార్పొరేషనుదే..: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు( శుభోదయం న్యూస్) : పత్తి కొనుగోలువిషయంలో కేంద్రంపై, సీసీఐపై తెచ్చిన ఒత్తిడి ఫలించిందన్నారు మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. యడ్లపాడు మండలం తిమ్మాపురం తిరుమల కాటన్ మిల్లు లో వున్న సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఈరోజు పరిశీలించారు. పత్తి కొనుగోళ్ల తీరుపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పత్తి రైతుల ఇబ్బందులపై తాను అసెంబ్లీలో, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్రంతోనూ మాట్లాడామని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు కూడా సీఎం చంద్రబాబు ద్వారా కేంద్ర జౌళి శాఖ మంత్రికి లేఖ రాశారని తెలిపారు. తమ పోరాటం ఫలితంగా కేంద్రం నిబంధనలు సడలించి 15 శాతం వరకూ తేమ ఉన్నప్పటికీ కొనుగోలుకు అంగీకరించిందని ప్రత్తిపాటి చెప్పారు. ఇప్పటికే కాటన్ మిల్లులన్ని దెబ్బతిన్నాయని, సరైన మద్దతు ధర ఇవ్వకుండా రైతులను నష్టానికి గురిచేస్తే రైతులు పత్తి పంట వేయటం మానేస్తారని ప్రత్తిపాటి హెచ్చరించారు. కాబట్టి కేంద్రం, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి రైతులను ఆదుకోవాలన్నారు. ఎటువంటి షరతులు లేకుండా చివరి క్వింటాలు వరకూ పత్తి కొనుగోలు చేయాలని అధికారులను కోరారు. ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా తాను అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా రైతులకు ప్రత్తిపాటి పుల్లారావు భరోసా ఇచ్చారు.

# ప్రత్యేక పూజలలో పాల్గొన్న పత్తిపాటి.




చిలకలూరిపేట,పాలపర్తి శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్): పట్టణంలోని, 38వ వార్డు, కొండ్రుపాడు గ్రామంలో వేంచేసియున్న పోలేరమ్మ తల్లి దేవస్థానం వద్ద జంగా వినాయకరావు వారి మిత్ర మండలిఏర్పాటుచేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొని అనంతరం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనభోజనాల్లో పాల్గొన్న మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు , జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తోట రాజా రమేష్,తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద సేవాశ్రమానికి సీలింగ్ ఫ్యాన్స్ బహూకరణ



మాచర్ల ప్రతినిధి: వేల్పుల చిన్న గురవయ్య ( శుభోదయం న్యూస్): మాచర్ల స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామి వివేకానంద సేవాశ్రమానికి మీనాక్షి కంటి హాస్పిటల్ డైరెక్టర్ మరియు రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు అయినటువంటి మారేపల్లి లక్ష్మీనారాయణ 20,000 రూపాయలు విలువగల ఆరు సీలింగ్ ఫ్యాన్ లను అందజేసినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు .ఈ సందర్భంగా మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో స్వామి వివేకానంద సేవాశ్రమానికి లక్ష్మీనారాయణ సీలింగ్ ఫ్యాన్సును బహుకరించటం చాలా ఆనందదాయకమన్నారు .స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ ఏపీఆర్జేసీ కోచింగ్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించే సమయంలో విద్యార్థినీ విద్యార్థులు ఫ్యాన్స్ లేక చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని గోవిందరెడ్డి లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే వారు స్పందించి ఈ ఫ్యాన్స్ ను వితరణ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత 20 సంవత్సరముల నుండి స్వామి వివేకానంద స్ఫూర్తితో మెట్టు గోవింద రెడ్డి చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలకు స్పందించి ముఖ్యంగా ఆయన చేసే సేవా కార్యక్రమాలలో విద్యార్థినీ విద్యార్థులలో విద్యార్థి దశ నుంచే నైతిక ఆధ్యాత్మిక విలువలు పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టడం చాలా గొప్ప విషయం అన్నారు . అంతే కాకుండా మాచర్ల పట్టణంలోని వృద్ధులు, వికలాంగులు, అనాధలకు మరియు యాచకులకు మూడు పూటలా స్వయంగా వారి దగ్గరికి వెళ్లి నిత్య అన్నదానం చేయటం మరియు అనాధ శవాలకు అంతిమ సంస్కారాలు నిర్వహించడం చాలా గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఆయన చేసే సేవా కార్యక్రమాలకు మేము కూడా ఎంతో కొంత సహాయాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా భవిష్యత్తులో స్వామి వివేకానంద సేవాశ్రమానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలనాడు మరియు ప్రతిభా కాలేజీల డైరెక్టర్ మరియు రోటరీ క్లబ్ సీనియర్ మెంబర్ అయినటువంటి నాగుర్ వలి, స్వామి వివేకానంద సేవాశ్రమంలోని విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే జూలకంటి




మాచర్ల ప్రతినిధి: వేల్పుల చిన్న గురవయ్య (శుభోదయం న్యూస్): ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పనిచేస్తేనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అన్నారు.సోమవారందుర్గి మండల పరిధిలోని మండల ప్రజా పరిషత్ భవనంలో ఏర్పాటుచేసిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలను అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధి పదంలో నడిపించాలని అన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు భేషజాలకు పోకుండా పరస్పర సహకారం సమన్వయంతో ప్రణాళికబద్ధంగా శాఖల వారీగా అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని కోరారు. స్వల్పకాలిక ప్రయోజనాల కొరకు కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాల కొరకు పనులు చేయాలని అధికారులను కోరారు. మండల పరిధిలో శాఖల వారీగా అభివృద్ధికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన కుప్పాల వెంకటసుబ్బయ్య



సిద్ధవటం మండలం విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్ ): కడప జిల్లా ఇన్చార్జిఎస్పి విద్యాసాగర్ నాయుడు ను సోమవారం తన కార్యాలయంలో ఏపీ పంచాయతీ రాజ్ చాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పల వెంకటసుబ్బయ్య మర్యాదపూర్వకంగా ఎస్పీతో కలిసి శాలువా కప్పి బొకే తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కుప్పాల వెంకటసుబ్బయ్య తో పాటు రాజంపేట జనసేన సమన్వయకర్త అధికారి దినేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన కందుకూరు ప్రైవేటు హాస్పిటల్ డాక్టర్స్



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ – శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):కందుకూరు పట్టణం లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం కందుకూరు పట్టణానికి చెందిన ప్రైవేటు హాస్పిటల్ డాక్టర్స్ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు గారిని మర్యాదపూర్వంగా కలిశారు.ఈ సందర్భంగా డాక్టర్లు పట్టణంలో భద్రత దృష్ట్యా నూతనంగా ఏర్పాటు చేస్తున్న సి.సి కెమెరాలు ఏర్పాటు కొరకు 3.80 లక్షల రూపాయలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అందజేశారు..ఈ సందర్భంగా పట్టణంలో సీసీ కెమెరా ఏర్పాటుకు తమ వంతు సహాయం అందించిన ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్స్ ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు..ఈ కార్యక్రమంలో కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ – శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉలవపాడు నందు ప్రిన్సిపాల్ జి. లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన రాజనీతి శాస్త్రం మరియు ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో పోలీసు డిపార్ట్మెంట్ వారి సహకారంతో గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణ, సోషల్ మీడియా మరియు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తుపదార్థాలకు, అంతర్జాలానికి బానిసలు కావద్దని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉలవపాడు ఎస్సై కె. అంకమ్మ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న ఆన్లైన్ మోసాల గురించి వివరిస్తూ సోషల్ మీడియాలో మీయొక్క వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలని, సైబర్ నేరగాళ్ళ బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. సోషల్ మీడియా వేదికలలో ఇతరులను అసభ్య పదజాలంతో దూషిస్తూ వ్యక్తిత్వహననానికి పాల్పడవద్దని, విద్యార్థులు జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని, దాని కొరకు నిరంతరం శ్రమిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

## శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు



బుచ్చియ్యపేట మండలం రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్ ):మండలంలోని సీతయ్యపేట గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో 4వ కార్తీక సోమవారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకొని అభిషేకాలు నిర్వహించుకున్నారు.శివనామ స్మరణతో శివాలయం మారుమోగాయి. అదేవిధంగా చిట్టియ్య పాలెం, రాజాం, నీలకంఠపురం, బుచ్చియ్య పేట, వడ్డాది, ఎల్బీపీ అగ్రహారం గ్రామాలలో శివాలయాలు శివనామ స్వరముతో మారుమోగాయి.

## కృషి విజ్ఞాన కేంద్రం లో పర్యటించిన టీడీపీ బృందం.



బుచ్చియ్యపేట మండలం రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్): బుచ్చయ్యపేట మండలం కొండెంపూడి గ్రామంలో సోమవారం కృషి విజ్ఞాన కేంద్రంలో పర్యటించి అక్కడ విత్తనాలు సేకరణ ఎలా చేసుకోవాలి, కూరగాయలు పెంచే విధానం ఇతర పంటలు ప్రకృతి పద్ధతిలో తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి చేసుకునే విధానం తెలుసుకున్నారు. కృషి విజ్ఞాన కేంద్రాణి పరిశీలించిన విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు, ఎంపీపీ నాగేశ్వరాదేవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ తమీమ్ అన్సారియాకి, ఎరిక్షన్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన.....

గుండంచర్ల, కలనూతల, సుంకేసుల గ్రామ ప్రజలు..



దోర్నాల, మండల రిపోర్టర్ – ఆవుల్లయ్య (శుభోదయం న్యూస్): ఏళ్ల తరబడి బండరాళ్లు తేలిన వెలుగొండ ప్రభావిత గ్రామాల రోడ్డుకు 50 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించిన ఎరిక్షన్ బాబు మార్కాపురం నుండి గుండంచర్ల, కలనూతల, సుంకేసుల గ్రామాలకు వెళ్లే రహదారి గుంతలమయమై రాళ్లు



తేలాయి. ఇటీవల ఈ రహదారిని సందర్శించిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా గారికి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారికి 3 గ్రామాల ప్రజలు రోడ్డు సమస్యను వివరించారు. దీంతో స్పందించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా గారు 50 లక్షల రూపాయలతో రోడ్డు మంజూరు చేయించారు. దీంతో ఈరోజు టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు రోడ్డు పనులను ప్రారంభించారు..ఏళ్ల తరబడి జగన్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన వైసీపీ నాయకులు రోడ్డు సమస్యను గాలికి వదిలేశారని, టీడీపీ ప్రభుత్వం రాగానే ఈ రోడ్డుకు మోక్షం కలిగిందన్నారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, కలెక్టర్ తమీమ్ అన్సారియా గారికి, టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారికి గ్రామాల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

## రూట్ మార్చిన రేషన్ మాఫియా....!

త్రిపురాంతకం టు వినుకొండ

వైపు తరలిస్తున్న రేషన్ మాఫియా దుండగులు...

రేషన్ బియ్యం మాఫియాకు అధికారుల అండదండలు మెండు...

త్రిపురాంతకం: (శుభోదయం న్యూస్ ):(గుత్తా చిన్న మూర్తయ్య)యర్రగొండపాలెం నియోజకవర్గం లో పేట్రేగుతున్న రేషన్ బియ్యం మాఫియా గోడం పాయింటు నుండి చౌకదుకాణం వరకు అంతా రేషన్ మాఫియా ఆగడాలే త్రిపురాంతకం మండలంలో మొత్తం 35 చౌక దుకాణాలు ఉండగా వాటికి ప్రతి నెల నిత్యవసర సరుకులు సరఫరా చేసి కార్డుదారులకు పంపిణీ చేస్తారు అయితే గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎంఎల్ఎస్ గోడం పాయింట్ నుండి చౌక దుకాణాలకు సరఫరా అయ్యే నిత్యవసర సరుకుల రవాణా వాహనం వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ రూట్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారు అలాంటిది గడిచిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి రూట్ ఆఫీసర్ ను తొలగించి నేరుగా రవాణా చేసే వాహన కాంట్రాక్టర్ రూట్ ఆఫీస్ వరకు వ్యవహరిస్తారు ఇలా చేయడంపై బాధ్యతలేని రవాణా చేసే వాహన కాంట్రాక్టర్ రేషన్ మాఫియాకు సహకరించి వారు డీలర్ల నుండి కొంత మొత్తం రేషన్ బియ్యాన్ని గోడంలోనే కొనుగోలు చేసి నిలుపుదల చేస్తారు. రేషన్ మాఫియాకు నియోజకవర్గ రాజకీయ నాయకుడి అండదండలు మెండు ఉన్నాయి. అదే తంతు ప్రస్తుత ప్రభుత్వంలో కూడా నడుస్తుందని సామాన్య పేదలైన కార్డు దారులకు కిలో పది రూపాయల చొప్పున డబ్బులు అంటగట్టి భారీగా డీలర్లు ఎండియు ఆపరేటర్లు రేషన్ మాఫియాకు సహకరించి సొమ్ము సొమ్ము చేసుకుంటున్న వైనం ఆ శాఖ అధికారులకు తెలియనిదేమీ కాదని పేదలైన కార్డుదారులు బహిరంగంగానే గ్రామాల్లో చెప్పుకుంటున్నారు దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రేషన్ మాఫియాకు సహకరిస్తున్న త్రిపురాంతకం మండలంలోని డీలర్లు ఎండియు ఆపరేటర్లు పై ప్రత్యేక అధికారులను నియమించి చర్యలు చేపట్టి పేదలకు న్యాయం జరిగేలా చూడాలని మండలంలోని పేదల కోరుతున్నారు.

## నేటి కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి! - సిఐటియు



టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- కేంద్ర ప్రభుత్వ విధానాలపై సంయుక్త కిసాన్ మోర్చా సిఐటియు ఆధ్వర్యంలో నేడు ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం అయినప్పటికీ ఎటువంటి మార్పు లేదన్నారు. ఎన్డీఏకు భాగస్వామ్యంగా ఉన్న తెలుగుదేశం జనసేన పార్టీల ప్రభుత్వాలు రాష్ట్రంలో అదే విధానాలను అమలు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 500 జిల్లాల్లో ఈ నిరసన కార్యక్రమం జరుగుతుందని శ్రీనివాసరావు తెలిపారు. అందులో భాగంగా జరిగే ఈ ధర్నా కార్యక్రమంలో కార్మికులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. తదనంతరం కరపత్రాల ప్రదర్శన గావించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి రాము వి మోజస్ సుబ్బారావు టంగుటూరు జరుగుమల్లి మండలాలకు సంబంధించిన ఉద్యోగులు కార్మికులు పాల్గొనడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఉగ్ర



కనిగిరి రిపోర్టర్ జీ ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్):ఆరోగ్య పరంగా ఇక్కట్లు పడకూడదు అనే ఉద్దేశ్యంతో పలు అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న 10 కుటుంబాలకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.అమరావతి గ్రౌండ్స్ లో నియోజకవర్గంలోని 10 మందికి 11, 09,948/- చెక్కులు అందజేశారు.పేదల ఆరోగ్యానికి ప్రాముఖ్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో వైద్య చికిత్సలు చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చులను తిరిగి వారికి అందజేసి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నట్లు తెలియజేసారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యసేవలు అందేలా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు.

## రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి




యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి కాకర్ల కోటయ్య (శుభోదయం) న్యూస్ : రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు సాంబశివరావు, బాణాల రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక హక్కుల కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటికరణ ఆపాలని, ఈ నెల 26 తేదీన కలెక్టరేట్ దగ్గర ఏపీ రైతు సంఘం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా రైతులను కార్మికులను వ్యవసాయ కూలీలను పెడచెవిన పెట్టి దేశ సంపదఅంతా కార్పొరేట్లకు దోచిపెట్టడం జరిగినది రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు అప్పుల పాలవుతున్న ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. వ్యవసాయానికి సరైన బడ్జెట్ లేక గిట్టుబాటు ధర లేక నిల్వ ఉంచడానికి గిడ్డంగులు లేక రైతులు పండించిన పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను కూడా ఇవ్వలేకపోతుందంటే ఈ ప్రభుత్వాలు రైతుల పైన కార్మికుల పైన ఏమాత్రం శ్రద్ధ ఉందో ఒకసారి గమనించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఆత్మబలిదానాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కాపాడాలని వ్యవసాయ కూలీలకు గ్రామస్థాయిలోనే పనులు కల్పించి వారి జీవన ప్రమాణాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి.గురునాథం పాల్గొన్నారు.

## నాగ చైత్ర జన్మదిన వేడుకలలో పాల్గొన్న దారపనేని




ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ పరిధిలోని పోతవరం గ్రామ వాస్తవ్యులు చెనికల ఆవులయ్య, నారాయణమ్మ మనవరాలు, తాతయ్య జంపా శ్రీను, అమ్మమ్మ తిరుపతమ్మ ల మనవరాలు చెనికల నాగార్జున ధర్మపత్ని లక్ష్మి దంపతుల కుమార్తె నాగచైత్ర మొదటి జన్మదిన వేడుకలు విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ పాల్గొని చిరంజీవి నాగ చైత్ర ను అక్షింతలతో ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీలు చెనికల పెదమాల కొండయ్య, వెంగమ్మ, చెనికల చిన్న మాల కొండయ్య, శ్రీనివాసులు, నాగేశ్వరరావు, వెంకటయ్య, మానం మల్లికార్జునరావు, బొడ్డు సుధాకర్, చెనికల రామయ్య రామయ్య, మాధవ, రమణ, మనోజ్, మహేష్, శివకృష్ణ, రవి, సురేష్, వెంకటరత్నం సమస్త చెనికల వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని చిరంజీవి నాగ చైత్ర ను అక్షింతలతో ఆశీర్వదించారు.

## బడి నుంచే ఉపాధి బాట




కనిగిరి రిపోర్టర్ జీ ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు తమ కాళ్ళ మీద నిలబడి ఉపాధి ఆలోచనలు పెంచుకునే దిశగా ప్రభుత్వం విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు పి.ఎం.శ్రీ పథకం ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కనిగిరి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయని కలవ విజయలక్ష్మి పేర్కొన్నారు.సోమవారం కనిగిరిలో వృత్తి విద్యా కోర్సు అయిన బ్యూటీ అండ్ వెల్నెస్ శిక్షణ లో భాగంగా నగరం లోని ఓ బ్యూటీ సెంటర్ నందు విద్యార్థినులకు క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సు కార్యక్రమం జరిగింది.ఇందులో బాగంగా అధునాతన పద్దుతుల్లో




సౌందర్య సాధనాలను ఎలా ఉపయోగించాలో శిక్షణ ఇచ్చారు. కాగా ఈ విద్యా సంవత్సరం ఈ పాఠశాల నందు బ్యూటీషియన్, రిటైల్ సర్టిఫికేట్ కోర్సులు 9,10తరగతుల్లో నూతనంగా ప్రారంభించారని ఆమె తెలిపారు. విద్యార్థులు పాఠశాల విద్యను అభ్యసిస్తునే ఉపాధి పై దృష్టి సారించి, ఉన్నతంగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కోర్సుల పట్ల విద్యార్థులు ఉత్సాహం చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్సు శిక్షకులు కె. ఆది నారాయణమ్మ, కె. జాన్సీ,ఉపాధ్యాయిని లు షేక్ దిల్షాద్ బేగం,ఆదిలక్షమ్మ,విజయలక్ష్మి,పాలవర్ధిని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వల్లి సమేత భుజంగేశ్వర స్వామి ఆలయంలో ప్రసాదాలు పంపిణీ చేసిన ఆకుపాటి కుటుంబీకులు




ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్):కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని చారిత్రాత్మక ఆలయం శ్రీ వల్లి సమేత భుజంగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేసిన ప్రముఖ రియల్టర్ ఆకుపాటి రమణయ్య కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక మాసం చివరి సోమవారం రోజున ఆలయంలో ప్రసాదాల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి కుటుంబ సభ్యులు, మిత్రులు బంధువులు పాల్గొన్నారు.

## పాత ప్రభుత్వ వైద్యశాలను, పాత ఎమ్మార్వో కార్యాలయాన్ని పరిశీలించిన డాక్టర్ ఉగ్ర



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో నిరుపయోగంగా ఉన్న పాత ప్రభుత్వ వైద్యశాల భవనం, పాత తహసిల్దార్ కార్యాలయమును పరిశీలించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత తాసిల్దార్ కార్యాలయాన్ని అంగన్వాడి కేంద్రాన్ని కానీ ఇతర



ప్రభుత్వ కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు. పూర్తిగా శిధిలమైన పాత ప్రభుత్వ వైద్యశాలను తీసివేసి బాలికల హాస్టల్ నిర్మించాలని స్థానిక నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, ఉప్పలపాటి హరిబాబు, కోటిరెడ్డి, ఎంఈఓ కరుణ కుమారి, ఈవో అరవింద, మెంటా నరసింహారావు, హాయ్ పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, తడికమల్ల సుబ్బారావు, ఆర్ఆర్ రఫీ, శేషం మోషే, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## షేక్ షారుక్ బాబు వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాదరావు (శుభోదయం న్యూస్): కనిగిరి ఒంగోలు బస్టాండ్ నందు గల షాదీఖాన లో షైక్ హనీఫ్ గారి కుమారుడు షైక్ షారుక్ బాబువివాహ వేడుకలో పాల్గొని వరుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్,పెద్ద ఇస్మాయిల్, చిన్న ఖాసీంషా,షైక్ మాదర్ వలి, ఆదాంషా,అబ్బాస్,ఖాదర్ వలి,సిద్ధిక్, మహబూబ్ బాషా,కో-ఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు గద్దె శ్రీనివాసులు కుటుంబ సభ్యులను పరామర్శించిన డాక్టర్ ఉగ్ర



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): సీనియర్ టిడిపి నాయకులు రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి కీర్తిశేషులు గద్దె శ్రీనివాసులు కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ అన్ని విధాల అండగా నిలుస్తుందని వారికి భరోసానిచ్చిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నాయకులతో టీ బ్రేక్ ముచ్చట్లు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో సోమవారం వివిధ కార్యక్రమాలకు హాజరై బిజీ బిజీగా గడిపిన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఏం సి చైర్మన్ యారవశ్రీనివాసులు మరియు స్థానిక నాయకులతో కలసి జాతీయ రహదారి లో ఉన్న టీ షాప్ లో టీ బ్రేక్ ముచ్చట్లు కొనసాగించారు. ఈ సన్నివేశం చూసిన పట్టణ ప్రజలు డాక్టర్ ఉగ్రను మాస్ లీడర్ అని ఎందుకంటారో అందరికీ తెలిసినట్లు అయింది అని ప్రజలు వ్యాఖ్యానించారు.

## శివ కేశవులకు ప్రీతికరమైన మాసం కార్తీక మాసం



మాచర్ల ప్రతినిధి: వేల్పుల చిన్న గురవయ్య (శుభోదయం న్యూస్ ):శివకేశవులకు కార్తీక మాసం ఎంతో ప్రీతికరమైనదని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ ప్రాంతంలో గల వివిఎన్ గార్డెన్స్ నందు బ్రహ్మకుమారిస్ ఓంశాంతి స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాసం ఆధ్యాత్మిక రహస్యం కార్యక్రమానికి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కార్తీకమాసానికి మించిన మాసం లేదని ఈ మాసంలో చేపట్టిన ఎటువంటి కార్యక్రమమైన దిగ్విజయంగా ముగిస్తారని ఆయన అన్నారు. బ్రహ్మకుమారిస్ సంస్థ గురించి సంస్థ సభ్యులను అడిగి తెలుసుకున్నారు 1937 రాజస్థాన్లో స్థాపించిన ఈ సంస్థ ప్రపంచ స్థాయి గుర్తింపు పొందటం సంతోషకరమన్నారు ఈ సమస్త చేస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాలు మరెన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ ఉన్నతికి పాటుపడుతుందని ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ఆనందదాయకమన్నారు. ప్రజలు భక్తి భావంతో పాటు సేవాభావాన్ని పెంపొందించుకొని తోటి వారికి సహాయ పడాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, పట్టణ అధ్యక్షులు కొమ్మెర దుర్గారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కునిశెట్టి వెంకటేశ్వర్లు, కంభంపాటి అనిల్, డాక్టర్ కమలహాసన్ రావు, బ్రహ్మకుమారి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## తండ్రి రుణం తీర్చుకున్న కూతుర్లు మరియు అల్లుళ్ళు శ్మశానం వరకు పాడే మోసిన వైనం




యాడికి నవంబర్ 25 మండల రిపోర్టర్-బండారు బాలకృష్ణ(శుభోదయం న్యూస్ ):మండల కేంద్రంలోని లాలెప్ప కాలనీలో నివాసం ఉంటున్న చింతా కృష్ణమూర్తి (63) అనారోగ్యంతో సోమవారం మృతి చెందడం జరిగింది. మృతుడికి ముగ్గురు కూతుర్లే ఉండడం చేత మోయడానికి మనషులు అవసరం అయ్యి యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులను సంప్రదించడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే ఫౌండేషన్ సభ్యులు వెళ్లి చింతా కృష్ణమూర్తి అంత్యక్రియలను పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాడే మోయడం మొదలుపెట్టే ముందు ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మనిషి చివరి మజిలీ అయిన ఈ కార్యక్రమానికి ఎవరు పాడేమోసిన ఏమీ కాదని కూతుళ్ళైన, అల్లుళ్లయిన పాడే మోయవచ్చని అలా మోయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు ఎదురుకావని ఇప్పటివరకు మా ఫౌండేషన్ ద్వారా దాదాపు 50 అంతిమ కార్యక్రమాలు చేశామని, ఎవరికీ ఎటువంటి ఇబ్బంది ఎదురు కాలేదని సభ్యులు చెప్పిన మాటలు విని చింతా కృష్ణమూర్తి కూతుళ్ళు కాలూరి మీనా, పూట్లూరు రాజేశ్వరి, చౌడం లత మరియు అల్లుళ్ళు పుట్లూరు చంద్రశేఖర్, కాలూరి గోవర్ధన్, వరుసకు కోడుకు అయిన బండారు సోమశేఖర్ పాడే మోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు మరియు వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులు బండారు బాలకృష్ణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, బడిగించల వేణు,మెటికల చెన్నయ్య, పర్లపాటి మహేంద్ర, సాయివరపు నాగరాజు, సాకరే శంకరప్ప, గాంధీజీ స్కూల్ రామ మోహన్, పోలిశెట్టి రామాంజనేయులు పాల్గొనడం జరిగింది.

## నాటి పాలకుల పాపం.. నేటి పిల్లలకు శాపం మధ్యాహ్న భోజన పథకానికి తూట్లు

### కంభంపాడు ప్రభుత్వ పాఠశాలలకు రెండు నెలలుగా అందని ఎండీఎం రైస్



మాచర్ల ప్రతినిధి: వేల్పుల చిన్న గురవయ్య(శుభోదయం న్యూస్ ):నాటి పాలకుల పాపం నేటి పిల్లలకు శాపంగా మారింది.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆకలి తీర్చేందుకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకానికి తూట్లు పొడుస్తున్నారు.నాటి ప్రభుత్వంలో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బియ్యం పాఠశాలలకు ఇవ్వకుండా ఇచ్చినట్లు ఆన్లైన్లో నమోదు చేసి వాటిని డీలర్లు బొక్కేశారు. ఆ శాపం ఇప్పుడు విద్యార్థులను వెంటాడుతుంది.విద్యార్థుల ఆకలి కేకలకు కారణమవుతుంది. వివరాలిలాఉన్నాయి. మాచర్ల మండలంలోని కంభంపాడు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్, మెయిన్ రోడ్ లో ఉన్న ఎంపీపీ స్కూల్,ఎస్సీ కాలనీలో ఉన్న ఎంపీపీ పాఠశాలలకు రెండు నెలలుగా మధ్యాహ్న భోజనం పథకానికి అందించాల్సిన బియ్యం రావడంలేదని సోమవారం ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయినీలు ఆర్ విజయ్ కుమారి,ఎం. రత్నప్రభ,ఎం.మేరీ ప్రశాంతి లు ఎంఈఓ అల్లి సురేష్ ద్వారా మాచర్ల ఇన్చార్జి తహసీల్దార్ వాణికి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఎంఈఓ అల్లి సురేష్ మాట్లాడుతూ కరోనా టైంలో పాఠశాలలకు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ యోజన పథకం బియ్యం వచ్చాయని ఆ బియ్యాన్ని అప్పుడు పాఠశాలలకు ఇవ్వకుండా ఇచ్చినట్లు ఆన్లైన్లో పొందుపరచడంతో అది ఇప్పుడు ఆ పాఠశాలకు ఓపెనింగ్ బ్యాలెన్స్ ఉన్నట్లు చూపించడంతో అక్టోబర్, నవంబర్ నెలలకు సంబంధించిన మధ్యాహ్న భోజన బియ్యం ఇవ్వలేదన్నారు. ఆ పాఠశాలల హెచ్ఎంలు మాట్లాడుతూ గతంలో బియ్యం ఇవ్వకుండా ఇచ్చినట్లుగా ఆన్లైన్ చేయడంతో ఇప్పుడు ఓపెనింగ్ బ్యాలెన్స్ చూపిస్తున్నారని దీంతో అక్టోబర్, నవంబర్ బియ్యం రాలేదని అయినా అక్కడో ఇక్కడో తెచ్చి సర్దుబాటు చేసి విద్యార్థులకు వండి పెడుతున్నామని, ఇక మా వల్ల కావడం లేదని, ఎంతో కష్టంగా ఉందని వాపోయారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ విషయంపై డిటి వాణీని వివరణ అడగగా ఎక్కడ లోపం ఉందో దానిని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.

## శివాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే జూలకంటి భూమి పూజ



మాచర్ల ప్రతినిధి: వేల్పుల చిన్న గురవయ్య ( శుభోదయం న్యూస్: దుర్గి)దుర్గి మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి శివాలయ నిర్మాణానికి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు. సోమవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో చేపట్టిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ గ్రామ శివాలయ నిర్మాణంలో భాగస్వామ్యం అవటం ఎంతో ఆనందకరమని ఇలాంటి మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు అవటం పూర్వజన్మ సుకృతం అని అన్నారు అనంతరం గ్రామస్తులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే జూలకంటి కి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



మాచర్ల ప్రతినిధి: వేల్పుల చిన్న గురవయ్య ( శుభోదయం న్యూస్: వెల్దుర్తి)మాచర్ల నియోజకవర్గం పరిధిలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పంపిణీ చేశారు. సోమవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 27 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.34 లక్షల విలువ కలిగిన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బ్రైట్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి బిజెపి జనసేన నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని నెల్లూరు రోడ్డు నందు నూతనంగా జి దయాసాగర్ ఆధ్వర్యంలో ప్రారంభించిన బ్రైట్ హాస్పిటల్ ప్రారంభోత్సవ వేడుకలకు హాజరైన ఈవో అరవింద్ రెడ్డి, టిడిపి బిజెపి జనసేన నాయకులు.

## పెట్రోల్ బంక్ నిర్మాణానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనంద రెడ్డి భూమి పూజ.



మాచర్ల, నియోజకవర్గ ఇన్చార్జ్ వేల్పుల చిన్న గురవయ్య- ( శుభోదయం న్యూస్):వెల్దుర్తి మండల పరిధిలోని శిరిగిరిపాడు గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్నటువంటి పెట్రోల్ బంకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వెల్దుర్తి ప్రాంతంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం పట్ల ఈ ప్రాంత రైతాంగానికి ఎంతగానో సహాయపడుతుందని అన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే జూలకంటి కి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఎర్రగొండపాలెం రానున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్...



దోర్నాల, మండలం రిపోర్టర్ : ఆవులయ్య (శుభోదయం న్యూస్): రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఉదయం 10 గంటలకు యర్రగొండపాలెం లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తారు.కావున యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఐదు మండలాల జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీ లు,సర్పంచులు, ప్రజాప్రతినిధులు,వైసీపీ మండల కన్వీనర్లు,వైసీపీ నాయకులు, వైసీపీలోని వివిధ విభాగాల సభ్యులు పాల్గొనగలరు.

## ఘనంగా కార్తీక వనసమారాధన మరియు పూజా కార్యక్రమాలు





స్టేట్ బ్యూరో, ఆచంట ఆనంద్ దక్షిణా మూర్తి, (శుభోదయం న్యూస్ ): అనకాపల్లి జిల్లా,నర్సీపట్నం లో గల శ్రీ. గాయత్రీ బ్రాహ్మణ సేవ సంఘం వారు కార్తీక మాసం సందర్బంగా చెట్టుపల్లి గ్రామం లో గల శ్రీ బొల్లా ప్రగాఢ శేషు మాస్టర్ గారి తోట లో కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా నర్సీపట్నం చుట్టుపక్కల పరిసర మండలాల వాళ్ళు అందరూ కలిపి 450 మంది ఈ కార్యక్రమం లో పాలుగోన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా రుద్రాభిషేకం, గౌపూజ, విష్ణు సహస్రనామం పారాయణ, నృత్యాలు, సంగీతం, పిల్లలకు లక్కీ డ్రా, మ్యూజికల్ చైర్, తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

## లైఫ్ ఇచ్చిన ఫ్రెండ్షిప్ ఒకరికి జాబ్, మరొకరికి ఫ్రీ స్టడీ




దర్శి, (శుభోదయం న్యూస్):దర్శి నియోజకవర్గంలో ఫ్రెండ్షిప్ అనే బంధం ఓ కుటుంబానికి జీవితాన్ని కల్పించింది. ఇంట్లో ఒకరికి ఉద్యోగం కల్పించి, మరొకరి ఉన్నత విద్యకు అయ్యే ఖర్చులను భరిస్తుంది ఆ ఫ్రెండ్షిప్. కురిచేడు మండలం బయ్యవరం కు చెందిన కిలారి రామ మోహన్ రావు కు దర్శికి చెందిన అరిగెల రామ్మోహన్ తో 30 ఏళ్ల క్రితం కాలేజీలో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ఫ్రెండ్షిప్ గా మారి స్నేహితుని జీవితంలో వెలుగులు నింపింది. దర్శిలో స్టిక్కరింగ్ చేస్తూ జీవనం సాగిస్తూ ఉన్న అరిగెల రామ్మోహన్ (స్టిక్కరింగ్ రాము) ను కాలం ఆర్థిక సమస్యలలోకి నెట్టేసింది. ఓవైపు పిల్లల చదువులు, మరోవైపు ఆర్థిక సమస్యలతో సతమవుతూ ఉన్న స్టిక్కరింగ్ రాము పరిస్థితిని తెలుసుకున్న ఆయన ఫ్రెండ్ కిలారి రామ మోహన్ రావు ఫ్రెండ్షిప్ కోసం ఏదైనా చేయాలనుకున్నాడు. వెంటనే స్టిక్కరింగ్ రాముతో మాట్లాడి, నీ ఇద్దరి పిల్లల చదువులలో ఒకరి భాధ్యత నేను తీసుకుంటానని, ఎవరికి ఏమి కావాలో ఛాయిస్ ఈస్ యువర్స్ అని ధైర్యం కల్పించారు. వెంటనే స్టిక్కరింగ్ రాము తన కూతురిని బీటెక్ చేయించాలని ఉందని, ఆర్థిక సహకారం అందించాలని కోరారు. వెంటనే కాదనకుండా నాలుగేళ్ల ఇంజనీరింగ్ డిగ్రీ కు అయ్యే ఫీజుల మొత్తాన్ని భరిస్తానని కిలారి రామ మోహన్ రావు హామీ ఇచ్చాడు. మాట ఇచ్చినదే తడవుగా ఇప్పటికే రెండేళ్లకు రెండు లక్షల రూపాయల ఫీజును చెల్లించారు. అంతేకాకుండా తిరుపతిలో కిలారి రామ మోహన్ రావు కు ఉన్న ఫ్లవర్స్ బిజినెస్ బ్రాంచ్ లో స్టిక్కరింగ్ రాము కు ఉద్యోగం కల్పించి ఉపాధి కల్పించారు. ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నాకు, నా ఫ్రెండ్ కిలారి రామ మోహన్ రావు వెన్నంటే ఉంటూ నా కూతురికి లక్షల రూపాయల విలువైన ఇంజనీరింగ్ విద్యను ఉచితంగా అందించి, నాకు ఉపాధి కల్పించాడని, ఇలాంటి ఫ్రెండ్ నాకు దొరకడం నా అదృష్టం అంటున్నారు స్టిక్కరింగ్ రాము. దర్శి నియోజకవర్గంలో విద్య, ఉపాధి కల్పించిన ఫ్రెండ్షిప్ గా వీరి ఫ్రెండ్షిప్ నలుగురికి ఆదర్శంగా నిలుస్తుందని చెప్పక తప్పదు మరి.


## యాడికిలో చురుకు గా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం




యాడికి నవంబర్ 25 మండల రిపోర్టర్-బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ఎదురుగా సోమవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం టిడిపి కన్వీనర్ రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో కొనసాగింది.ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షల ప్రమాద బీమా ఉంటుందని తెలిపారు. సభ్యత్వం వ్యాలిడిటీ రెండు సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. టిడిపి సభ్యత్వాన్ని ప్రతి నాయకుడు ,కార్యకర్తలతో చేపించాలని కోరారు. పార్టీ కమిటీ లో ఉన్న సభ్యులందరూ తమ వార్డులలో సభ్యత్వాన్ని చురుకుగా చేపించాలని కోరారు. టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని ఈ సందర్భంగా కన్వీనర్ రుద్రమ నాయుడు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, పట్టణ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ, మైనార్టీ అధ్యక్షుడు సుభాన్, మధురాజు, బొట్టు శేఖర్ చంద్ర, చందు, ఫిరోజ్, చంద్రశేఖర్ రెడ్డి, మునీంద్ర, ఉదయ్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# లావణ్య..అందంలో రాయల్ ప్రిన్సెస్!




మెగా కోడలు లావణ్య త్రిపాఠి టాలెంట్ గురించి అందరికీ తెలిసిందే. అందాల రాక్షసి సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. అందం, అభినయంతో స్పెషల్ మార్క్ క్రియేట్ చేసుకున్నారు. స్టార్ హీరోల సరసన నటించి తెలుగు సినీ ప్రియులను అలరించారు. మంచి ఫ్యాన్ బేస్ ను సొంతం చేసుకున్నారు. / అయితే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ను గత ఏడాది లావణ్య పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇటలీలో వారి పెళ్లి ఘనంగా జరిగింది. కుటుంబసభ్యులు, కొద్దిమంది సన్నిహితుల మధ్య వరుణ్, లావణ్య ఒకటయ్యారు. పెళ్లి తర్వాత లావణ్య సినిమాలు చేయరని ఆ మధ్య వార్తలు వచ్చాయి. కానీ ఇప్పుడు వరుస ప్రాజెక్టులను లైన్ లో పెడుతున్నట్లు తెలుస్తోంది. పెళ్లి తర్వాత లావణ్య.. మిస్ పర్ఫెక్ట్, పులి మేక వెబ్ సిరీస్ లతో ప్రేక్షకుల ముందుకు వచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రస్తుతం సతీ లీలావతి వెబ్ సిరీస్ లో నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఆమె సరసన యంగ్ హీరో ప్రియదర్శి నటిస్తున్నట్లు సమాచారం. దాంతోపాటు మరో మూడు సినిమాల్లో యాక్ట్ చేస్తున్నట్లు సినీ ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. అందులో ఓ కోలీవుడ్ మూవీ కూడా ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే లావణ్య అటు ఫ్యామిలీ లైఫ్.. ఇటు కెరీర్ ను సక్సెస్ ఫుల్ గా నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటారు లావణ్య. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ ను పోస్ట్ చేస్తుంటారు. చీరల్లో దిగిన పిక్స్ ను ఎక్కువగా షేర్ చేస్తుంటారు. బేబీ పింక్ కలర్ శారీలో దిగిన పిక్స్ ను పోస్ట్ చేశారు. సింపుల్ గా రెడీ అయ్యి తీసుకున్న ఫొటోస్ పోస్ట్ చేశారు. లవ్ సింబల్ ను క్యాప్షన్ గా ఇచ్చారు. ప్రస్తుతం లావణ్య కొత్త పిక్చర్స్.. సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీంతో నెటిజన్లు తెగ స్పందిస్తున్నారు. లైకులు కొడుతూ కామెంట్ సెక్షన్ నింపేస్తున్నారు. మెగా కోడలు.. రాయల్ ప్రిన్సెస్ లా ఉన్నారంటూ కామెంట్లు పెడుతున్నారు. పింక్ శారీలో లావణ్య అదిరిపోయారని చెబుతున్నారు. సో నైస్ అని అంటున్నారు. సింపుల్ గా ఉంటూనే అట్రాక్ట్ చేస్తున్నారని చెబుతున్నారు. సూపర్ మెగా ప్రిన్సెస్ అని సందడి చేస్తున్నారు. మరి లావణ్య కొత్త పిక్స్ ను మీరు చూశారా?

# వ్యానిటీ వ్యాన్‌లో మంటలు పెట్టిన బ్యూటీ



కింగ్ ఫిషర్ మోడల్ రుహీ సింగ్ పరిచయం అవసరం లేదు. మధుర్ భండార్కర్ %-%క్యాలెండర్ గర్ల్%-% చిత్రంలో అద్భుతంగా నటించి మెప్పించిన ఈ బ్యూటీ టాలీవుడ్ లోనూ అడుగుపెట్టింది. మంచు కాంపౌండ్ లో ఓ సినిమా చేసింది. అయినా ఇక్కడ ఆశించినంతగా వెలగలేదు. / ఇంతలోనే రూహీ సోషల్ మీడియాల్లో చెలరేగుతూ ప్రకటనల ద్వారా ఆదాయం ఆర్జిస్తోంది. ఈ భామ వరుస ఫోటోషూట్లు ఇన్ స్టాలో అగ్గి రాజేస్తున్నాయి. ఇక గ్లామర్ డోస్ పరంగా ఈ బ్యూటీ తగ్గేదేలే అంటూ చెలరేగుతోంది. తాజాగా రుహీ వ్యానిటీ వ్యాన్ లో స్వేచ్ఛగా ఫోజులిచ్చిన ఫోటోలు కొన్ని ఇన్ స్టాలో షేర్ చేయగా అవి వైరల్ గా మారుతున్నాయి. సింపుల్ వైట్ ఫ్రాక్ లో థై అందాలను ఎలివేట్ చేస్తూ రూహీ ఇచ్చిన ఫోజులు కిల్ చేస్తున్నాయి. ఈ లుక్ స్టన్నర్ అంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. రూహీ టూ బోల్డ్ గా ఉంది! అంటూ అభిమానులు ఈ ఫోటోషూట్ పై కామెంట్లు జోడిస్తున్నారు. తాజా ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. రుహీ క్యాలెండర్ గర్ల్.. ఇష్క్ ఫరెవర్.. బొంగు.. ఆపరేషన్ కోబ్రా అనే చిత్రాల్లో నటించింది. కోవిడ్ సమయంలో వాయిదా పడిన చిత్రాలను విడుదల చేయించే పనిలో ఉందిప్పుడు.

# నమ్రత.. ట్రెడిషనల్ వేర్ లో కుందనపు బొమ్మలా..



నమ్రతా శిరోద్కర్.. ఒకప్పటి హీరోయిన్ గా, సూపర్ స్టార్ హీరో మహేష్ బాబు సతీమణిగా అందరికీ సుపరిచితమే. మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసిన నమ్రత.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఆ తర్వాత 1993లో మిస్ ఇండియా టైటిల్ ను గెలుచుకున్నారు.ఆ సమయంలో పలు అందాల పోటీల్లో పార్టిసిపేట్ చేసి తన టాలెంట్ ఏంటో చూపించారు. / 1998లో బాలీవుడ్ లోకి హీరోయిన్ గా జబ్ ప్యార్ కిస్సే హోతా హై సినిమాతో అడుగుపెట్టారు. తక్కువ టైమ్ లోనే ఎక్కువ ఫేమ్ సంపాదించుకున్నారు. స్టార్ హీరోయిన్ హోదాను దక్కించుకున్నారు. వరుస సినిమా అవకాశాలు సొంతం చేసుకున్నారు. ఆ సమయంలో టాలీవుడ్ మేకర్స్ దృష్టిలో పడ్డారు. మహేష్ బాబు వంశీ మూవీలో నటించే ఛాన్స్ అందుకున్నారు. ఆ సినిమాతోనే టాలీవుడ్ కు హీరోయిన్ గా పరిచయమయ్యారు నమ్రత. డెబ్యూతో మంచి హిట్ అందుకున్నారు. ఆ తర్వాత పలు సినిమాల్లో యాక్ట్ చేశారు. అయితే వంశీ మూవీ టైమ్ లో మహేష్ బాబుతో ప్రేమలో పడ్డారు. కానీ వారి లవ్ మ్యాటర్ చాలా కాలం పాటు బయటపడలేదు. అంత సీక్రెట్ గా మహేష్ తో నమ్రత ప్రేమాయణాన్ని నడిపించారు. అలా 2005లో మహేష్ తో ఏడడుగులు నడిచారు. గౌతమ్, సితారకు జన్మనిచ్చారు. పెళ్లి తర్వాత సినిమాలకు గుడ్ బై చెప్పేసి వివిధ ఆఫర్స్ వచ్చినా రిజెక్ట్ చేశారు. ఫ్యామిలీకి పూర్తిగా పరిమితమై మహేష్ బాబుకు సంబంధించిన అన్ని వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. డేట్స్, మూవీస్, యాడ్స్, డ్రెస్సింగ్, వ్యాపారాలు.. అలా అన్నింటా మార్క్ చూపిస్తున్నారు. అయితే సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటారు నమ్రత. ఫ్యామిలీకి సంబంధించిన అప్డేట్స్ క్స్ ను షేర్ చేసి సందడి చేస్తుంటారు. తన పిల్లలకు సంబంధించిన విషయాలు పంచుకుంటూ ఉంటారు. తాజాగా డార్క్ బ్లూ కలర్ ను ఎప్పటికప్పుడు ఇస్తుంటారు. వెకేషన్ కు వెళ్తే అక్కడ దిగిన పిట్రెడిషనల్ వేర్ లో దిగిన పిక్స్ ను పోస్ట్ చేశారు నమ్రత. ఒక దశ కాదు, నా ఎప్పటికీ సౌందర్యం! అంటూ క్యాప్షన్ ఇచ్చారు. దాని తగ్గట్టు గానే ఎంతో అందంగా కనిపిస్తున్నారు. కుందనపు బొమ్మలా ఉన్నారు. ఆమె వల్ల అవుట్ ఫిట్ అండ్ జ్యూవెలరీకి అందం వచ్చిందని చెప్పాలి. ఇప్పుడు నమ్రత కొత్త పిక్స్ వైరల్ గా మారగా.. సూపర్ మేడమ్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. చాలా బాగున్నాయని చెబుతున్నారు.



# జ్యోతి పాప హై గ్లామర్ డోస్.. స్టన్నింగ్!



గుప్పెడంత మనసు సీరియల్ ద్వారా తెలుగు ప్రేక్షకులకి పరిచయం అయిన కన్నడ నటి జ్యోతి పూర్వజ్. జ్యోతి రాయ్ పేరుతో నటిగా అరంగేట్రం చేసిన ఈ బ్యూటీ సీరియల్ లో హీరో తల్లి పాత్రలో నటించింది. తరువాత ఈ సీరియల్ లో తన పాత్ర కంప్లీట్ అయ్యాక పూర్తిస్థాయిలో గ్లామర్ వైపు ఫోకస్ చేసింది. యంగ్ డైరెక్టర్ సుకు పూర్వజ్ ని వివాహం చేసుకున్న జ్యోతి రాయ్ తన పేరుని కూడా మార్చుకుంది. / ప్రస్తుతం సుకు పూర్వజ్ దర్శకత్వంలోనే 'ఏ మాస్టర్ పీస్' అనే సూపర్ హీరో చిత్రంలో జ్యోతి పూర్వజ్ నటించింది. ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. అలాగే భర్త సుకు దర్శకత్వంలో రీసెంట్ గా 'కిల్లర్' అనే సినిమాకి ఆమె సైన్ చేసింది. దాంతో పాటు మరో సినిమా కూడా ఆమె చేతిలో ఉంది. ఇలా మూడు, నాలుగు సినిమాలకి జ్యోతి పూర్వజ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇవన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. ఇదిలా ఉంటే జ్యోతి పూర్వజ్ ఇన్ స్టాగ్రామ్ లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తన గ్లామర్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో జ్యోతి షేర్ చేస్తూ ఉంటుంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతాయి. రెగ్యులర్ గా జిమ్ లో వర్క్ అవుట్ లు చేస్తూ పర్ఫెక్ట్ లుక్ తో తన అందాన్ని జ్యోతి పూర్వజ్ మార్చుకుంటుంది. ఆమె అందం, ఆకర్షణతో ఇట్టే ఆకట్టుకుంటుంది. ఈ కారణంగానే జ్యోతి పూర్వజ్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంటుంది. ఇక ఈ అమ్మడు ఫోటోలు కొన్ని ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. మంత్రముగ్ధులని చేసే అందంతో ప్రకాశవంతంగా మెరిసిపోతుంది. ప్రతి హృదయాన్ని ఆమె గ్లామర్ ఇట్టే ఆకర్షిస్తుంది. స్వచ్ఛమైన గ్లామర్ కి చిరునామాగా జ్యోతి పూర్వజ్ ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. రోజు రోజుకి ఆమె అందంలో స్టార్ హీరోయిన్స్ కి పోటీ ఇస్తుందని ఫ్యాన్స్ అంటున్నారు. సరైన బ్రేక్ దొరికితే టాలీవుడ్ లో లేడీ సూపర్ స్టార్ గా మారే సత్తా జ్యోతి పూర్వజ్ కి ఉందని కామెంట్స్ చేస్తున్నారు.

